నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
ప్రకాశం | బాపట్ల
ఆదివారం 27 ఏప్రిల్ 2025
పేజీలు 8

# ఎస్పీ ప్రత్యేక దృష్టి.. కేసు కొలిక్కి

## వీరయ్య కేసులో వేట ప్రారంభించిన ఎస్పీ దామోదర్
## హత్య కేసులో మరో వాహనం గుర్తింపు
## ద్విచక్రవాహనంపై తిరుగుతూ పరిశీలిస్తున్న ఎస్పీ
## సిసి ఫుటేజ్ పరిశీలన, నిందితులెవరనేది అంచనా

సూర్యప్రతినిధి, ఒంగోలు

వేట మొదలైంది... హత్య కేసు ఛేదించేందుకు జిల్లా ఎస్పీ రంగంలోకి దిగారు. అడుగడుగునా నిఘా కెమెరాల పరిశీలన.. అనుమానితుల నుంచి సమాచారం రాబట్టేందుకు ఎస్పీ ఆదేశాలతో పోలీస్ యంత్రాంగం కదిలింది. రాష్ట్రంలో సంచలనం రేపిన టిడిపి నేత వీరయ్య చౌదరి హత్యకేసును ఎస్పీ దామోదర్ స్వయంగా రంగంలోకి దిగడంతో కేసుకు సంబంధించిన మరిన్ని ముఖ్య ఆధారాలు లభ్యమైనట్లు సమాచారం.. దీంతో కేసును ఎస్పీ ప్రత్యేక పరిశీలనతో కొలిక్కి వచ్చినట్లు తెలుస్తుంది.





తెలుగుదేశం పార్టీ నేత వీరయ్యచౌదరి హత్యకేసు ఛేదించేందుకు జిల్లా ఎస్పీ దామోదర్ రంగంలోకి దిగారు. కేసెను ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఎస్పీ మూడు రోజుల రోజుల వ్యవధిలోనే కేసును కొలిక్కి తెచ్చినట్లు సమాచారం. ఇప్పటికే ఈ కేసుకు సంబంధించిన ఒక స్కూటీని పోలీసులు గుర్తించగా తాజాగా మరో ద్విచక్రవాహనాన్ని గుర్తించారు. కేసును ఛేదించిందుకు ఎస్పీ దామోదర్ స్వయంగా ద్విచక్ర వాహనంపై పర్యటించి అందుబాటులో ఉన్న సీసీ కెమెరాలను ఆయన క్షుణ్ణంగా పరిశీలించారు. ఎక్కడ చిన్న సమాచారం వచ్చిన దానిని పరిశీలించి దర్యాప్తును వేగవంతం చేశారు. ఇప్పటికే ఈ కేసులో పురోగతి కనిపిస్తుండగా మరిన్ని పక్క ఆధారాలను సేకరించి నిందితులను ప్రజల ముందు ఉంచనున్నారు. ఈ కేసు విషయంలో నిందితులు ఎవరనే దాని పై ప్రజల లో తీవ్ర చర్చ జరుగుతున్న తరుణంలో ఈ కేసును ముగింపు తీసుకొని వచ్చేందుకు జిల్లా ఎస్పీ ప్రత్యేక దృష్టి సారించడంతో కేసు దాదాపుగా కొలిక్కి వచ్చినట్లు సమాచారం. త్వరలో పూర్తి ఆధారాలతో నిందితులను ఎస్పీ దామోదర్ ప్రజల ముందు నిలబెట్టనున్నారు.

# గంగపుత్రులకు సీఎం చంద్రబాబు చేయూత

## జగన్ జీవో 217 తెచ్చి మత్స్యకారుల జీవనోపాధిపై దెబ్బ
## మత్స్యకారుల సంక్షేమం కూటమి పాలనతోనే సాధ్యం
## మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి

సూర్యప్రతినిధి, ఒంగోలు

సముద్రాన్ని నమ్ముకుని జీవనం సాగించే గంగపుత్రులకు మేలు చేసేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎప్పుడూ ముందే ఉంటారు. ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం మత్స్యకారులకు వేట నిషేధకాల భృతి రూ.10 వేల నుంచి 20 వేలకు పెంచాం. గత 5 ఏళ్ల వైసీపీ పాలనలో జగన్ మత్స్యకారులకు చేసిందేమీ లేకపోగా కనీసం వేట నిషేధ కాలభృతిని కూడా సక్రమంగా ఇవ్వలేదు. జీవో 217 తెచ్చి జగన్ రాష్ట్రంలో సొసైటీ ఆధ్వర్యంలో నడిచే చెరువులు, జలాశయాలు వైసీపీ



నేతలకు అప్పజెప్పి మత్స్యకారుల జీవనోపాధిపై దెబ్బ కొట్టారు. నేడు చంద్రబాబు నాయుడు ఆ జీవో రద్దు చేసి మత్స్యకారులకు అండగా నిలిచారు. గత టీడీపీ హయాంలో మత్స్యకారుల కోసం అనేక సంక్షేమ పథకాలు అమలు చేశాం. మత్స్యకారులకు సబ్సిడీతో పడవలు, వలలు, ఐస్ బాక్స్‌లు, డీజిల్ అందించాం. రూ.5 లక్షల చంద్రన్న భీమా అమలు చేశాం. డ్వాక్రా సంఘాల్లోని మహిళలకు రూ. 10 వేలు ఆర్థిక సాయం చేశాం. మత్స్యకారుల పిల్లల కోసం రాష్ట్రంలో ఆరు రెసిడెన్షియల్ స్కూల్స్ ప్రారంభించామని మంత్రి తెలియజేశారు.

# మత్స్యకారులకు అండగా ప్రభుత్వం

## వేట నిషేధ భృతి రూ.10 వేలు నుంచి రూ 20 వేలకు పెంపు
## మత్స్యకారులకు మెగా నగదు చెక్కును అందజేసిన జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా

ఒంగోలు, మేజర్‌న్యూస్ : ప్రతి ఏటా 2 నెలల పాటు ఉండే చేపల వేట నిషేధ కాలంలో మత్స్యకార కుటుంబాల జీవనం కోసం ఇచ్చే భృతిని రాష్ట్ర ప్రభుత్వం రూ 10 వేల నుంచి రూ. 20 వేలకు పెంచడం జరిగిందని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా తెలిపారు. శనివారం ఒంగోలు కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో మత్స్య శాఖ ఏర్పాటు చేసిన సముద్ర చేపల వేట నిషేధ కాలంలో నిషేధ భృతి పంపిణీ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా పాల్గొని మెగా చెక్కును మత్స్యకారులకు అందచేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ చేపల వేట నిషేధం వలన



ప్రభావితమయ్యే ప్రతి మత్స్యకారుని కుటుంబానికి ఇచ్చే సహాయం భృతిని రాష్ట్ర ప్రభుత్వం పది వేల నుండి ఇరవై వేల వరకు పెంచడం జరిగిందని అన్నారు. ఈ పథకం ద్వారా ప్రకాశం జిల్లాలో 2025-26 సంవత్సరానికి గాను 5,501 మంది సముద్ర మత్స్యకారులకు ఒక్కో కుటుంబానికి ఇరవై వేల రూపాయల చొప్పున మొత్తం పదకొండు కోట్ల ఇరవై వేల రూపాయలు లబ్ది చేకూరనున్నట్లు కలెక్టర్ తెలిపారు. జిల్లాలో కొత్తపట్నం, ఒంగోలు, టంగుటూరు, సింగరాయకొండ, నాగులుప్పలపాడు మండలాలకు చెందిన 5,501 మంది మత్స్యకారులకు ఈ భృతిని అందచేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ రోజు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు స్వయంగా శ్రీకాకుళం జిల్లాలో ఈ భృతిని మత్స్యకారులకు అందచేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మత్స్య శాఖ జాయింట్ డైరెక్టర్ శ్రీనివాసరావు, కొత్తపట్నం ఎంపిపి అంజిరెడ్డి, జిల్లా మత్స్యకార సొసైటీ అధ్యక్షులు పేరయ్య, మత్స్యకార సంఘాల ప్రతినిధులు తిరుపతిరావు, సున్నం తిరుపతి, రాయం శ్రీనివాసరావు, వివిధ మత్స్యకార సంఘాల ప్రతినిధులు, మత్స్యకారులు తదితరులు పాల్గొన్నారు.

# సరిపడా ఇసుక నిల్వలను ఉంచాలి

## జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా అధికారులకు ఆదేశం



ఒంగోలు, మేజర్‌న్యూస్: జిల్లాలో రాబోయే రోజుల్లో సరిపడా ఇసుక నిల్వలు ఉండేలా చూడాలని కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా అధికారులను ఆదేశించారు. కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జిల్లా గనుల శాఖ అధికారులు, జిల్లాలోని ఆరు ఇసుక స్టాక్ యార్డుదారులతో సమీక్ష నిర్వహించారు. రాబోయే వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని ముఖ్యమంత్రి ఆదేశాల ప్రకారం లక్ష మెట్రిక్ టన్నుల ఇసుకను ప్రకాశం జిల్లా వినియోగదారులు వర్షాకాలపు అవసరాల కోసం వివిధ డిపోలలో నిల్వ ఉంచాల్సిందిగా ఆదేశించారు. ఇసుక అక్రమ రవాణా, దుర్వినియోగం, బ్లాక్ మార్కెట్ విక్రయదారులపై సంబంధిత తహసీల్దార్ల ద్వారా హెచ్చరించి క్రిమినల్ కేసులు నమోదు చేయాలని సూచించారు. ఇసుక స్టాక్ యార్డుదారులు జిల్లాలో మరిన్ని ఇసుక నిల్వ డిపోలకు అనుమతులను, వాగులు వంకల నుంచి ట్రాక్టర్ల ద్వారా దూర ప్రాంతాలకు ఇసుక రవాణాను మరింత కట్టడి చేయాలి. ఇసుక అక్రమార్కులపై కఠిన చర్యలు తీసుకోవాలి, కేసులు నమోదు చేయాలని కలెక్టర్ ఆదేశించారు.






# సచివాలయంలో కంపును ఊడ్చేశారు

## 'సూర్య' కథనానికి స్పందించిన అధికారులు - ఆఘమేఘాలపై కార్యాలయంలో స్వచ్ఛత పనులు

ఒంగోలు, మేజర్‌న్యూస్: కంపు కొడుతున్న 'వితలాపురం సచివాలయం' అనే కథనానికి అధికారుల్లో కదిలిక వచ్చింది. శనివారం ప్రచురించిన 'సూర్య' కథనానికి వెంటనే సచివాలయ అధికారులు ఆగమేఘాల మీద స్పందించారు. అపరిశుభ్రతగా ఉన్న సచివాలయంలో వెంటనే స్వచ్ఛ భారత్ పెట్టారు. కార్యాలయంలోని అన్నీ రూములను శుభ్రం చేశారు. మరుగుదొడ్లు క్లీన్‌గా చేసి వాడుకలోకి తీసుకొచ్చారు. కార్యాలయ ఆవరణలో ఉన్న చెత్తా చెదారాన్ని తొలగించారు. కార్యాలయం మొత్తం పరిశుభ్రంగా ఉండేలా శుభ్రం చేయించారు. దీంతో కార్యాలయం మెరిసిపోతోంది.



# ఘోరంగా పురపాలక ఉన్నత పాఠశాల ఫలితాలు



బాపట్ల టౌన్, మేజర్ న్యూస్: ఇటీవల విడుదలైన పదవ తరగతి పరీక్షా ఫలితాలలో జిల్లాలో ప్రైవేటు స్కూళ్లకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారు. ప్రైవేట్ పాఠశాలల ఉత్తీర్ణత శాతం కంటే ప్రభుత్వ పాఠశాలలు ఉత్తీర్ణ శాతమే మెరుగ్గా ఉండటంతో ప్రభుత్వ పాఠశాలల విద్యాబోధనపై నమ్మకం ఏర్పడింది. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను బాపట్ల జిల్లా కలెక్టర్ వెంకట మురళి శుక్రవారం కలెక్టరేట్లో అభినందించారు. బాపట్ల పురపాలక ఉన్నత పాఠశాలలో 208 మంది 10వ తరగతి విద్యార్థులు పరీక్షకు హాజరవ్వగా 94 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. 25 మందిలో నలుగురు విద్యార్థులు గైహాజరయ్యారు పరీక్షలకు. 94 మంది విద్యార్థుల్లో ముగ్గురు విద్యార్థులు 500 పేజీలకు మార్కులు సాధించి ఉత్తమ విద్యార్థులుగా పేరుగాంచిన కనీసం 50 శాతం ఉత్తీర్ణత కూడా లేకపోవడంతో పాఠశాలలో విద్యాబోధన అధ్వానంగా ఉందని పూర్వ విద్యార్థులు నిరుత్సాహాన్ని వ్యక్తం చేశారు. 208 మంది విద్యార్థులను 6 సెక్షన్లుగా ఏ బి సి డి ఇ ఎఫ్ లు గా విభజించి పాఠాలు బోధించారు. తెలుగులో 27 మంది ఉత్తీర్ణత సాధించగా ఇంగ్లీషులో 23 మంది ఉత్తీర్ణత సాధించారు. మ్యాక్స్ సైన్స్ లో శభాష్ అనిపించారు. సోషల్ స్టడీస్ లో 45 మంది ఉత్తీర్ణత సాధించారు. కానీ హిందీలో 204 మందికి గను 8 మంది ఉత్తీర్ణత సాధించడం పట్ల నిరుత్సాహాన్ని వ్యక్తం చేశారు. హిందీ ఉపాధ్యాయులు విద్యాబోధన పలువురిని ఆలోచింప చేస్తుందని వారి నిరుత్సాహాన్ని తెలిపారు తల్లిదండ్రులు పూర్వ విద్యార్థులు.

## 50 శాతం రాయితీపై విత్తనాలు సరఫరా



నగరం, మేజర్‌న్యూస్: రైతులకు 50 శాతం రాయితీపై పచ్చిరొట్ట, జీలుగ, జనుము, పిల్లిపెసర విత్తనాలు సరఫరా చేస్తున్నామని, వీటిని పొందేందుకు ఆయా రైతు సేవాకేంద్రాల్లో తమ పేర్లను నమోదు చేసికోవాలని మండల వ్యవసాయాధికారి వేమూరి రమేష్‌బాబు చెప్పారు. శనివారం స్థానిక వ్యవసాయ శాఖ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ కిలో జీలుగ రూ.123, జనుము రూ.109, పిల్లిపెసర రూ.180 లకు సబ్సిడీపై అందజేస్తున్నట్లు చెప్పారు. రైతులు తమ పొలాలు లోతుగా దున్నుకోవడం వలన చీడపీడలు నివారించుకోవచ్చని, తిరిగి పంట వేసిన పుడు ఆ పంటను కాపాడుకునేందుకు అవకాశం ఉంటుందన్నారు. భూగర్భ జలాలు కాపాడుకునేందుకు తమ పొలాల్లో నీటి కుంటలు ఏర్పాటు చేసికోవాలని, కవులుదారులు పంట సాగు హక్కు పత్రాలను సంబంధింత విఆర్ఓ నుంచి పొందాలని రమేష్‌బాబు తెలిపారు. సమావేశంలో ఎఇఒ నాగశ్రీనివాసరావు, విఏఏలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## శతాబ్ది ఉత్సవాలకు శ్రీకారం



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: ఆంధ్ర విశ్వ విద్యాలయం శనివారంతో వందవ సంవత్సరంలోకి అడుగు పడిందని అన్నారు బాపట్ల ఫోరం ఫర్ బెటర్ కార్యదర్శి డాక్టర్ పిసి సాయిబాబు. ఆంధ్ర విశ్వవిద్యాలయ శతాబ్ది ఉత్సవాలకు ఫోరం ఫర్ బెటర్ బాపట్ల ఆధ్వర్యంలో టౌన్ హాల్లో శనివారం గోడ ప్రతులను విడుదల చేసి, శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్ర విశ్వవిద్యాలయ స్థాపనకు బాపట్ల లోనే బీజం పడింది. విశ్వవిద్యాలయం కు ఇక్కడి టౌన్ హాల్ లోనే అంకురార్పణ జరిగింది. 1913లో ఇక్కడ జరిగిన ప్రథమాంధ్ర మహాసభలో ఆంధ్ర రాష్ట్రం తో పాటు, ఆంధ్ర విశ్వవిద్యాలయం కోసం నాయకులు డిమాండ్ చేశారు. వారి కోరిక మేరకు 13 సంవత్సరాల తర్వాత, 1926 ఏప్రిల్ 26 న ఆంధ్ర విశ్వవిద్యాలయం ఆవిర్భవించింది.ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల అధ్యాపకులు డాక్టర్ అబ్దుల్ కలాం, వసంత, నైమిశ, నాగ మల్లేశ్వరి, వెంకట లక్ష్మమ్మ, చైత న్య, ఎం. నరసింహా రావు, శ్రీనివాసరావు న్యూస్ పేపర్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

## నూతన కమిటీ ఏకగ్రీవ ఎంపిక



అద్దంకి, మేజర్‌న్యూస్: విశ్రాంత ఉద్యోగుల సంఘం నూతన కమిటీ బాధ్యులు నిరంతరం అందుబాటులో ఉండాలని, ఆదర్శంగా పని చేయాలని జిల్లా అధ్యక్షులు రావుల బాపయ్య చౌదరి అన్నారు. అద్దంకి తాలూకా విశ్రాంత ఉద్యోగుల సంఘం సమావేశం శనివారం ఉదయం గీతామందిరం వద్ద జరిగింది. సభకు పూర్వపు అధ్యక్షులు షేక్ మస్తాన్ అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన బాపయ్య చౌదరి మాట్లాడుతూ సుమారు 1100కు పైగా గల సభ్యులంతా ఏకతాటిపై నిలిచి భవనం పురోభివృద్ధికి సహకరిం చుకోవాలని సూచించారు. అనంతరం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. అధ్యక్ష, కార్యదర్శులుగా అడుసుమల్లి అనంతకోటేశ్వరరావు, నిమ్మరాజు నాగేశ్వరరావు, కోశాధికారిగా వారణాశి రఘురామశర్మ తోపాటు అసోసియేటు అధ్యక్షులుగా నర్రా గోపాలరావు, పల్లపు ఆంజనేయులు, గౌరవ అధ్యక్షులుగా కె.దేవసహాయం, ఉపాధ్యక్షులుగా ఏ. ప్రభాకరావు, పొన్నపల్లి బ్రహ్మానందం, పల్నాటి జయరాణి, ఆకుల చిన్నయోగయ్య, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా మక్కెన వెంకటేశ్వర్లును ఎంపిక చేశారు. కార్యక్రమాన్ని పుట్టంరాజు శ్రీరామచంద్రమూర్తి నేతృత్వం వహించారు.

## అక్రమ సంబంధ అనుమానంతో యువకుడిపై దాడి



రేపల్లె, మేజర్‌న్యూస్: భార్యపై అనుమానంతో పక్క ఇంట్లో అద్దెకి ఉంటున్న దేవరపల్లి నవీన్ కుమార్ (28) పై శనివారం ఉదయం ప్రక్కనే నివాసం ఉంటున్న డ్రైవర్ అశోక్ ప్రక్క ఇంట్లో కుర్చీలో కూర్చుని చదువుకుంటున్న నవీన్ కుమార్ పై అనుమానంతో గొడ్డలితో దాడి చేసి విచక్షణారహితంగా యువకుడిని తలభాగాన్ని, చేతులను గొడ్డలితో నరికి వేశాడు. అరుపులు కేకలు విన్న ఇరుగుపొరుగువారు వచ్చేసరికి దాడి చేసిన డ్రైవర్ అశోక్ గొడ్డలి తీసుకుని రేపల్లె పోలీస్ స్టేషన్ కు లొంగిపోవటానికి పరుగులు పెట్టాడు. త్వరలో జరగనున్న డీఎస్సీ పరీక్షలకు నవీన్ కుమార్ సిద్ధం అవుతున్నాడు. రేపల్లె పట్టణంలో జరిగిన ఈ సంఘటన స్థలానికి చేరుకున ఇరుగుపొరుగువారు 108 అంబులెన్స్ కి ఫోన్ చేయగా క్షతగాత్రు డైన నవీన్ కుమార్ ను రేపల్లె ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. వైద్యశాలలో డాక్టర్లు ప్రథమ చికిత్స చేసి అనంతరం మెరుగైన చికిత్స కోసం గుంటూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ మల్లికార్జునరావు తెలిపారు.



## గుర్తు తెలియని వాహనం ఢీకొని శిలాఫలకం ధ్వంసం

బాపట్ల రూరల్, మేజర్‌న్యూస్: బాపట్ల మండలం మూలపాలెం గ్రామంలో పంచాయితీ గ్రామీణ అభివృద్ధి శాఖ, గ్రామీణ నీటి సరఫరా శాఖ ఆధ్వర్యంలో గత వైఎస్ఆర్సిపి పాలనలో కేంద్ర ప్రభుత్వ నిధులతో అమృత్ సరోవర్ పథకం కింద 19.95 లక్షల రూపాయలతో మంచినీటి చెరువు పునరుద్ధరణ కార్యక్రమం ప్రారంభోత్సవ శిలాఫలకాన్ని శనివారం గుర్తుతెలియని వాహనం ఢీకొని ధ్వంసమైన సంఘటన చోటుచేసుకుంది. ఈ ఘటనపై మూలపాలెం గ్రామపంచాయతీ సర్పంచ్ వైయస్సార్ సిపి నాయకుడు బొలిమేర అనిల్ కుమార్ స్పందించి టిడిపి సానుభూతిపరులు ఈ విధంగా చేశారని తెలిపారు. ఈ ఘటనపై అధికారులు స్పందించి సంబంధిత వ్యక్తులను అదుపులోకి తీసుకొని వారి వాహనాలను సీజ్ చేయాలని కోరారు. ఇటు వంటి చర్యలకు పాల్పడిన వ్యక్తులు ఎంతటి వారైనా సరే న్యాయపరంగా పోరాడి శిక్ష పడేలా చేస్తామని తెలియజేశారు.

## సానుభూతి తెలిపిన వారికి కృతజ్ఞతలు: నామన



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: జనసేన పార్టీ అధినేత ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పిలుపుమేరకు పహల్గాంలో జరిగిన ఉగ్రవాదుల దాడిని తీవ్రంగా ఖండిస్తూ ఉగ్ర దాడిలో ప్రాణాలు కోల్పోయిన 28 మంది పర్యాటకుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలుపుతూ బాపట్ల నియోజకవర్గం లో మూడు రోజుల పాటు నిరసనలు తెలియజేసి అధినేత పిలుపును శిరసావహించిన జనసేన నాయకులకు, రాష్ట్ర మాజీ సైనికుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు తాండ్ర సాంబశివరావుకు కృతజ్ఞతలు తెలియజేశారు. జనసేన పార్టీ సమన్వ యకర్త నామన వెంకట శివన్నారాయణ. బాపట్ల పట్టణం చీలు రోడ్డు సెంటర్ జనసేన పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ సమన్వ యకర్త నామన వెంకట శివన్నారాయణ మూడు రోజులపాటు సంతాపం తెలిపిన జనసేన నాయ కులకు కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో ఉమ్మడి గుంటూరు జిల్లా లీగల్ సెల్ సభ్యురాలు బాపట్ల ఏరియా హాస్పిటల్ డెవలప్మెంట్ సభ్యురాలు జిదుగు విజయ మాధురి, ఊస మాధవి, అకి శెట్టి నాగమల్లేశ్వరి, సత్య నారాయణ మాస్టారు, కొట్ర మణి కంఠ, షైక్ కరీముల్లా, కె ఆర్ కె నాయుడు, బదే అంక మ్మరావు, బాబురావు, ఊస ప్రసాద్, కొక్కిరాల రాజేంద్ర,జిదుగు రాజేష్, పూల శ్రీనివాసరావు ,గండూరి మోహన్, సిగిరిశెట్టి సంజయ్ నాయుడు, జనసేన నాయకులు, కార్యకర్తలు, వీరమహిళలు తదితరులు పాల్గొన్నారు.

## పంట పొలాల్లో వ్యక్తి మృతదేహం



రేపల్లె, మేజర్‌న్యూస్: రేపల్లె పట్టణంలోని బీసీ హాస్టల్ వెనుక మాగాణి పంట పొలంలో మృతదేహం లభ్యం అయ్యింది. మృతుడు రేపల్లె పట్టణంలోని 14 వార్డుకు చెందిన ఓరుసు నాగరాజు(35)గా గుర్తించారు. మృతికి గల కారణాలు తెలియాల్సి ఉంది. సంఘటనా స్థలానికి చేరుకున్న రేపల్లె పట్టణ పోలీసులు మృతదేహాన్ని పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం రేపల్లె ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ మల్లికార్జున రావు తెలిపారు..

## రికార్డులపై అంగన్‌వాడిలు అవగాహన కలిగి ఉండాలి



కొల్లూరు, మేజర్‌న్యూస్: అంగన్వాడి కేంద్రాల రికార్డుల నిర్వహణపై అంగన్వాడి కార్యకర్తలు పూర్తిగా అవగాహన కలిగి ఉండాలని జిల్లా ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధికారి రాధా మాధవి అన్నారు. శనివారం కొల్లూరు మండలపరిషత్ కార్యాలయంలో అమృతలూరు ప్రాజెక్ట్ పరిధి లోని అంగన్వాడీ కార్యకర్తలకు సమావేశం సిడిపిఒ గన్నవరపు విజయలక్ష్మి అధ్యక్షతన జరి గింది. ఈ సమావేశంలోరాధా మాధవి ముఖ్య అతిథిగాపాల్గొని మాట్లాడుతూ కేంద్రాల్లోనే పిల్లల ఎత్తులు బరువులు కచ్చితంగానమోదు చేయాలన్నారు. గృహ సందర్శన ద్వారా పిల్లల వివరాలను నమోదు చేసి తల్లులకు అవగాహన కల్పించాలన్నారు. అంగన్వాడి కేంద్రంలో ప్రతి నెల నిర్వహించే ఈ సి సి ఇ డి కార్యక్రమంలో ప్రజాప్రతి నిధులను, తల్లులను ఆహ్వానించి ప్రీ స్కూల్ పుస్తకాలను పరిచయం చేయాలన్నారు. అంగన్వాడీ కేంద్రాలను పరిశుభ్రంగా ఉంచాలని న్నారు. పోషణ వాటిక లో భాగంగా మొక్కలను బాగా పెంచాలన్నారు. బరువు తక్కువగా ఉన్న పిల్లలను గుర్తించి తల్లులకు సమాచారం అందించి పౌష్టికాహారం ఎక్కువ మోతాదులో ఇచ్చే విధంగా చూడాలన్నారు. ప్రతినెల సిబి ఈవెంట్స్ కార్యక్రమాల ద్వారా లబ్ధిదారులకు మూఢనమ్మకాలను పోగొట్టాల న్నారు. కిశోర్ బాలికలకు బాల్య వివాహాల పై అవగాహన సదస్సులు నిర్వహించాలన్నారు. కార్యక్రమంలో సిడిపిఓ విజయలక్ష్మి ఏ సిడిపిఓ విజయరాణి సూపర్వైజర్ లు విజయలక్ష్మి పుజరున్నిసా అమృతవాణి మాధవి వెంకట రమణ నగరాజ కుమారి, శాంతి శ్రీ, శకుంతల సునీత సంపూర్ణ మాణిక్యం బిపిసి యోగా లక్ష్మి ఐదు మండలాల అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎస్పీని కలిసిన ఎమ్మార్పీఎస్ నాయకులు



వెలిగండ్ల, మేజర్‌న్యూస్: నూతన ఎస్‌పిని కలిసిన ఎమ్మార్పీఎస్ నాయకులు వెలిగండ్ల మండలం ఎమ్మార్పీఎస్ నాయకులు గూడూరు శేఖర్ మాదిగ ఆధ్వర్యంలో నూతన ఎస్పీని సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు నేలపాటి రాజమదిగా కనిగిరి నియోజకవర్గం ఇంచార్జ్ రావినూతల కోటయ్య మాదిగ పాల్గొనగా ఉపాధ్యక్షులు పల్లిపోగు యోహాను మాదిగ, ప్రధాన కార్యదర్శి కుమ్మరికుంట రాజు మాదిగ, ఎంఎస్పి అధ్యక్షులు చిటికె డానియల్ మాదిగ, జుటికె జాన్‌పాల్ మాదిగ పాల్గొన్నారు.

# జిల్లాలో ముమ్మర తనిఖీలు నిర్వహించిన పోలీసులు




బాపట్ల మేజర్‌న్యూస్: జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఆదేశాల మేరకు శనివారం పోలీస్ అధికారులు జిల్లా వ్యాప్తంగా ఏక కాలంలో సాయంత్రం 4 గంటల నుండి 6 గంటల వరకు విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. వాహనాలు, లాడ్జిలు, హోటల్లు, రిసార్ట్స్ లతో పాటు బస్టాండ్లు, రైల్వే స్టేషన్ లు ఇతర రద్దీ ప్రదేశాలలో తనిఖీలు నిర్వహించారు. దేశంలో ప్రస్తుతం నెలకొన్న పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని అసాంఘిక శక్తులు సంఘ విద్రోహ చర్యలకు పాల్పడే అవకాశం ఉన్నందున వారిని గుర్తించేందుకు ఈ తనిఖీలను నిర్వహించడం జరిగింది. రైల్వే స్టేషన్, బస్టాండ్లలో ప్రయాణికుల లగేజీ లను తనిఖీ చేశారు. లాడ్జిలు, హోటల్లు, రిసార్ట్స్ లలో అనుమానితుల గదులను పోలీసులు తనిఖీ చేసి పార్సిల్ కార్యాలయాలలో వివరాలను సేకరించారు. ఏమైనా అనుమానిత పార్సిల్ లు ఉంటే వాటిని ఎవరు పంపుతున్నారు? ఎక్కడికి పంపుతున్నారు? అను వివరాలను సేకరించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ప్రస్తుత దేశంలో నెలకొన్న పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని జిల్లా పరిధిలో ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా ముందస్తు చర్యలలో భాగంగా శనివారం సాయంత్రం 4 గంటల నుండి 6 గంటల వరకు జిల్లాలోని పోలీస్ అధికారులు సిబ్బంది వారి పరిదిలో విస్తృత తనిఖీలు నిర్వహించడం జరిగిందన్నారు. 22 రైల్వే స్టేషన్/బస్టాండ్/రద్దీ ప్రదేశాలలో యాంటీ చెక్స్ నిర్వహించి 44 మంది అనుమానితులను విచారించడం జరిగిందన్నారు. జిల్లాలోని 70 లాడ్జ/హొటల్/రిసార్ట్స్ లను తనిఖీ చేయడం జరిగిందని తెలిపారు. 46 ప్రదేశాలలో 504 వాహన తనిఖీ చేసి 30 సరైన పత్రాలు లేని అనుమానిత వాహనాలను సీజ్ చేయడం జరిగిందన్నారు. లాడ్జిలు, హొటల్లు, రిసార్ట్స్ ల నిర్వాహకులు అప్రమత్తంగా ఉండాలన్నారు. బస చేయడానికి వచ్చే వారి గుర్తింపు పత్రం తీసుకోవాలన్నారు. వారు ఏ పని మీద వచ్చారు? ఎన్ని రోజులు ఉంటారు? అను వివరాలను నమోదు చేసుకోవాలన్నారు. ప్రవేశ ద్వారం, రిసెప్షన్, కారిడార్, లాంజ్ లలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి వాటిని పరిశీలిస్తూ ఉండాలన్నారు. ఎవరి ప్రవర్తననైనా అనుమానాస్పదంగా ఉన్నట్లయితే వెంటనే సంబంధిత స్టేషన్ ఎస్.హెచ్.ఓ కు (లేదా) టోల్ ఫ్రీ నెంబర్ 112 కి కాల్ చేసి సమాచారం అందించాలన్నారు. పోలీస్ అధికారులు తనిఖీలు నిర్వహించే సమయంలో పోలీసులకు సహకరించాలని ఎస్పి తెలిపారు.

# డీఎస్సీ అభ్యర్థులకు న్యాయం చేయండి : డివైఎఫ్ఐ



మార్కాపురం, మేజర్‌న్యూస్: గత ఏడు సంవత్సరాలుగా ఎదురు చూస్తున్న నిరుద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం 16,347 పోస్టులతో డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయడాన్ని డివైఎఫ్ఐ స్వాగతిస్తూ రాష్ట్రంలో నిరుద్యోగులు ఐక్యంగా అనేక పోరాటాలు చేసి సాధించుకున్న మెగా డీఎస్సీ నోటిఫికేషన్‌లో లోపాలు ఉన్నాయని వాటిని తక్షణమే కూటమి ప్రభుత్వం పరిష్కరించి అభ్యర్థులకు న్యాయం చేయాలని మాజీ ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు, డివైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షకార్యదర్శులు వై. రాము, జి.రామన్న డిమాండ్ చేశారు. శనివారం విజయవాడలోని బాలోత్సవ భవన్ సెల్లార్లో డివైఎఫ్ఐ విలేకరుల సమావేశం నిర్వహించింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ, బిసిలను డీఎస్సీకి దూరం చేసే కుట్ర జరుగుతోందని ఆరోపించారు. ఇంటర్, డిగ్రీ, పీజీలో మార్కుల శాతంతో సంబంధం లేకుండా డీఎస్సీకి అనుమతి ఇవ్వాలని డిమాండ్ చేశారు. బిఈడి, డైట్ చేసి టెట్ అర్హత సాధించిన వాళ్ళు ఇప్పుడు ఎందుకు అనర్హులు అయ్యారు చెప్పాలని డిమాండ్ చేశారు. కొత్త నిబంధనను తొలగించి అందరికీ అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. తక్షణమేపై సమస్యలను కూటమి ప్రభుత్వం పరిష్కరించి అభ్యర్థులకు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ నాయకులు శివ, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## నగర పంచాయతీ కమిషనర్‌ను కలసిన స్వర్ణ గీత

పొదిలి, మేజర్‌న్యూస్:నగర పంచాయతీ కమిషనర్ గా బాధ్యతలు చేపట్టిన కేఎల్ఎన్ నారాయణరెడ్డిని శనివారం నగర పంచాయతీ కార్యాలయంలో ఏపీ మెడికల్ కౌన్సిల్ నెంబర్ డాక్టర్ స్వర్ణ గీత, టిడిపి ప్రధాన కార్యదర్శి కాటూరి శ్రీను కంచర్ల శీనులు మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం శాలువా కప్పి, పూల బొకే అందించి ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. నగర పంచాయతీ అభివృద్ధికి గట్టి కృషి చేయాలని వారు కోరారు.



## ప్రైవేట్, కార్పొరేట్ స్కూళ్ల ఫీజు, పుస్తకాల ధరలు పట్టిక పెట్టే విధంగా చర్యలు తీసుకోవాలి

### జై జనం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు చప్పిడి రవి బాబు



ఒంగోలు, మేజర్‌న్యూస్: జిల్లాలోని ప్రతి ప్రైవేట్ కార్పొరేట్ స్కూల్ ముందు ఏపీ ప్రభుత్వం నిర్ణయించిన స్కూల్ పీజు ధరల పట్టికను ప్రైవేట్ స్కూల్స్ ముందు పెట్టే విధంగా, ప్రైవేట్ స్కూల్ యాజమాన్యం వారు తల్లిదండ్రుల దగ్గర ఎల్‌కెజికి 25 వేల రూపాయలు, 7వ తరగతికి 35వేల రూపాయలు, 8వ తరగతికి 45వేలు, 9వ తరగతికి 50 వేలు, 10వ తరగతికి రూ.60వేలు మూడు విడతలుగా వసూలు అంతే కాకుండా బుక్స్ 3000 వేల రూపాయలు అయితే.. 6000 వేలు రూపాయిలు వసూలు చేస్తున్నా రని ఒక ప్రైవేట్ స్కూల్లో వెయ్యి మంది విద్యార్థులు ఉంటే 50లక్షలు అధిక వసూలు, యాజమాన్యానికి ఆదాయం వస్తుంది అని విద్యార్థులు తల్లిదండ్రులు ఫీజులు కట్టలేక అల్లాడుతున్నారని ప్రకాశం జిల్లా విద్యాశాఖ అధికారి ప్రతి ప్రైవేట్ కార్పొరేట్ స్కూల్ ముందర ధరల పట్టిక బోర్డులు పెట్టే విధంగా చర్యలు తీసుకోవాలని వినతిపత్రం ఇచ్చి మాట్లాడారు. ప్రకాశం జిల్లా జై జనం పార్టీ నాయకులు పేముల యోహాను, కాకుమాను యేసు దాసు, సుదర్శి శ్రీను, అబ్రహం, కనమాల జయకుమార్ పాల్గొన్నారు.

## మాతా శిశు వైద్యశాలలో గర్భిణీలకు బ్రెడ్స్, పండ్లు పంపిణీ



ఒంగోలు, మేజర్‌న్యూస్: పుట్టిన రోజులను ఆర్భాటంగా చేసుకునే ఆనవాయితీ నుండి సేవా కార్యక్రమాలు వైపు దృష్టిసారించడం అభినందనీయమని ఒంగోలు నగర మేయర్ గంగాడ సుజాత అన్నారు. సీతారావమ్మ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఒంగోలు మాతా శిశు వైద్యశాలలోప్రవాస భారతీయులు అమర్ చంద్ నాగ కిన్నెరల కుమార్తె తలశిల సౌమిక 11 వజన్మదినం సందర్భంగా గర్భిణీలకు బ్రేడ్, బిస్కెట్స్ పండ్లు పంపిణీ చేసే కార్యక్రమాన్ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి వెంకటేశ్వర్లు, సూర్య శ్రీ దివ్యాంగుల చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ మండవ మురళీకృష్ణలతో కలిసి ఆమె నిర్వహించారు. ఈ సేవ కార్యక్రమంలో ట్రస్టు ఉపాధ్యక్షుడు నూకతోటి శరత్ బాబు, మాతా శిశు వైద్యశాల సూపరిండెంట్ సుబ్బారావు, ఒంగోలు నగర అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు మారెళ్ళ సుబ్బారావు, మండవ సుబ్బారావు, సినీ నటులు దన్నారపు మస్తాన్ రావు, మాజీ కౌన్సిలర్ తన్నీరు సురేష్, తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కార్యకర్తల సెక్టార్ సమావేశం



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని అంగన్వాడీ కార్యకర్తల సెక్టార్ సమావేశం శనివారం సిఎస్ పురంలోని వి.ఆర్.నగర్ అంగన్వాడీ కేంద్రం నందు నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ వెలిగండ్ల ప్రాజెక్టు అధికారిణి జి.దేవకృపావరం ముందుగా నెలవారీ నివేదికలు రికార్డులు పరిశీలించారు. అనంతరం అధికారులు మాట్లాడుతూ అంగన్వాడీ కార్యకర్తలు కేంద్రాలను బలోపేతం చేయడానికి కృషిచేయాలని ప్రభుత్వం అందించే పోషక పదార్థాలు లబ్ధిదారులకు సకాలంలో పంపిణీ చేయాలని సమయపాలన పాటించి రికార్డులు సక్రమంగా నిర్వహించి జవాబుదారీతనంగా పనిచేయాలని అన్నారు. అదేవిధంగా కేంద్రాల్లో సమాచారం ఎప్పటికప్పుడు కంప్యూటరీకరణ చేయాలని ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా కార్యకర్తలు పనిచేసి పిల్లలకు విద్యాభ్యాసం చేయించి అన్నివిధాలా తీర్చిదిద్దాలని అంతేకాకుండా గ్రామాల్లో వ్యాధుల నివారణ పచ్చదనం పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. ఈ సందర్భంగా వెలిగండ్ల సీడీపీఓగా భాధ్యతలు చేపట్టిన సందర్భంగా సీడీపీఓ దేవకృపావరంను కార్యకర్తలు సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఇఓ జె.ప్రసాదరావు, సీడీపీఓ దేవకృపావరం, ప్రాజెక్టు కోఆర్డినేటర్ గంధం శామ్యూల్,అంగన్వాడీ కార్యకర్తలు, సిబ్బంది పాల్గొన్నారు.

## బైక్ అదుపుతప్పి యువకుడు మృతి



ముండ్లమూరు, మేజర్‌న్యూస్: బైక్ అదుపుతప్పి యువకుడు మృతి చెందిన సంఘటన పోలవరం సమీపంలో చోటు చేసుకుంది. పల్నాడు జిల్లా శావల్యపురం మండలంలోని కారుమంచికి చెందిన మస్తాన్ వలి దర్శి మండలంలోని శామంతా పూడికి పని మీద వచ్చి తిరిగి వెళుతు పోలవరం సమీపంలోని చెరువులు వద్ద బైక్ అదుపుతప్పి కింద పడి పోయాడు. క్షతగాత్రుని 108 వాహనంలో అద్దంకి హాస్పిటల్‌కి తరలిస్తుండగా మార్గ మధ్యలో మృతి చెందాడు. మృతుని భార్య మస్తాన్ బీ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏ.ఎస్.ఐ హనుమంత రావు తెలిపారు.



## అమ్మవారిని దర్శించిన హైకోర్టు రిజిస్ట్రార్

పిట్టలవానిపాలెం మేజర్ న్యూస్: మండలంలోని చందోలు గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ బగళాముఖి అమ్మవారి ఆలయానికి ఆంధ్రప్రదేశ్ హైకోర్టు రిజిస్ట్రార్ జనరల్ వైవిఎస్ బిజీ పార్థసారథి కుటుంబ సమేతంగా ఆలయానికి విచ్చేసి అమ్మవారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారికి దేవస్థానం తరపున వేద ఆశీర్వచనం జరిపి తీర్థ ప్రసాదాలు అందజేశామని ఆలయ కార్య నిర్వహణాధికారి జి.నరసింహామూర్తి ఒక ప్రకటనలో తెలిపారు.

## అంగరంగ వైభవంగా అంబడిపూడి వీరాంజనేయ స్వామి తిరునాళ్ల



బల్లికురవ, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని పెద్ద అంబడిపూడి గ్రామంలోని భక్తుల కోరికలు తీర్చే వీరాంజనేయ స్వామి 42వ వార్షిక తిరుణాల మహోత్సవం అంగరంగ వైభవంగా శనివారం నిర్వహించారు. ఆలయ అర్చకులు గరిమెళ్ళ పవన్ కుమార్ శాస్త్రి వేకుమజాము నుంచే స్వామివారికి పసుపు కుంకుమ అభిషేకాలు, ఆంజనేయస్వామి మూలవిరాట్‌కు పంచామృతాభిషేకాలు నిర్వహించి స్వామివారికి ఆకు పూజలు, కుంకుమ అర్చన నిర్వహించారు. పలు రకాల పూలతో మరియు తమలపాకులతో స్వామివారిని సర్వంగ సుందరంగా ప్రత్యేకంగా అలంకరించారు.అనంతరం భక్తులు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.గ్రామ ప్రజలు వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. సాయంత్రం వేళలో కోలాట ప్రదర్శన, భారీ విద్యుత్ ప్రభలు, పలు సాంస్కృతి కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అంబడపూడి గ్రామ కమిటీ సభ్యులు, బల్లికురవ ఎస్ఐ నాగరాజు పోలీస్ బందోబస్తుతో పర్యవేక్షించారు. అంబడిపూడి గ్రామ కమిటీ సభ్యులు ఎస్ఐ నాగరాజుకు పోలీస్ సిబ్బందికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## రైజ్ విద్యార్థులు అల్ డీజీ టెక్నాలజీస్ కంపెనీకి ఎంపిక




ఒంగోలు, మేజర్‌న్యూస్: స్థానిక వల్లూరు సమీపములోని రైజ్ కృష్ణ సాయి గ్రూప్ ఆఫ్ ఇంజనీరింగ్ కళాశాలలో 57 మంది విద్యార్థులు అల్ డిజీ టెక్నాలజీస్ కంపెనీకి ఎంపిక అయినట్లుగా కళాశాల చైర్మన్ శిద్దా వెంకటేశ్వర రావు తెలియచేశారు. ఈ ప్రాంగణ ఎంపికలకు అల్ డిజీ టెక్నాలజీస్ తరుపున హెచ్ ఆర్ సురేందర్ కళాశాలకు విచ్చేసి విద్యార్థులను కలసి వారికి మొదటగా గ్రూప్ డిస్కషన్, టెక్నికల్ రౌండ్, హెచ్‌ఆర్ రౌండ్ నిర్వహించారు. ఎంపికైన విద్యార్థులు టెక్ సపోర్ట్ రోల్లో అల్డిజి టెక్నాలజీస్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తారని వారి వార్షిక వేతనం రూ.2,40,000లు ఉంటుందని కళాశాల ప్లేసెమెంట్ ఆఫీసర్ తెలియచేశారు. రఘు బాబు అల్ డిజీ టెక్నాలజీస్ కంపెనీలో ఉద్యోగాలకు ఎంపిక అయిన విద్యార్థులను కళాశాల చైర్మన్ ఇస్కాల రంగమన్నార్, ట్రెజరర్ శిద్దా భరత్, రాగా చీఫ్ అడ్వైజర్ శిద్దా ప్రవల్లిక, కళాశాల డైరెక్టర్ డాక్టర్ భాస్కర్ రావు అభినందించారు.

# అధికారులతో ఎమ్మెల్యే ముత్తుముల సమావేశం

గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో స్థానిక శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి ఎంపీడీఓలు, ఆర్‌డబ్ల్యుఎస్, వ్యవసాయ అధికారులతో సమావేశమయ్యారు. వ్యవసాయ అధికారులతో మాట్లాడుతూ నియోజకవర్గంలో అకాల వర్షాలు, ఈదురు గాలుల వల్ల పంట నష్టపోయిన రైతులకు నష్ట పరిహారం చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని, సబ్సిడీపై అందించే వ్యవసాయ పనిముట్లు, యంత్ర పరికరాలు, సబ్సిడీ విత్తనాల పంపిణీ వంటి అంశాలపై చర్చించారు. బీసీ, ఎస్సి కార్పొరేషన్ లోన్ల మంజూరులో నిర్ణిత సమయానికి టార్గెట్ ను చేరుకోవాలని,



ఎస్సి కార్పొరేషన్ లోన్లు కేటాయించిన యూనిట్లు ప్రతీ ఒక్కరూ దరఖాస్తు చేసుకొనేలా అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. వేసవి కాలం కావటంతో గ్రామాల్లో త్రాగునీటి సమస్యలు రాకుండా ముందస్తు చర్యలు తీసుకొని, త్రాగునీటి సమస్య ఉన్న గ్రామాలను గుర్తించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండలం ఎంపీడీఓలు, ఆర్‌డబ్ల్యుఎస్ అధికారులు, వ్యవసాయ అధికారులు పాల్గొన్నారు.

## పంట కాలువల పనులు వేగంగా చేపట్టాలి: కలెక్టర్

బాపట్ల మేజర్ న్యూస్: జల వనరుల కింద పంట కాల్వల మరమ్మతులు, పునరుద్ధరణ పనులు వేగంగా చేపట్టాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి ఆదేశించారు. డి ఆర్ సి లో ప్రజా ప్రతినిధులు చర్చించిన అంశాలు, తీసుకున్న చర్యలపై శనివారం స్థానిక కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో ఆయన సమావేశం నిర్వహించారు. గుంటూరు ఛానల్, నల్లమడ కాల్వల అభివృద్ధి పనులు శరవేగంగా చేపట్టాలని కలెక్టర్ అన్నారు. జిల్లాలోని రైతుల శ్రేయస్సు కొరకు ప్రజా ప్రతినిధులు చర్చించిన అంశాలను అధికారులు పరిగణనలోకి తీసుకోవాలన్నారు. అద్దంకి నియోజకవర్గంలో మంజూరైన పనులు త్వరగా పూర్తి చేయాలన్నారు. గుంటూరు ఛానల్ విస్తరణకు నాలుగు ఎకరాల స్థలం భూ సేకరణ చేయాల్సి ఉందన్నారు. ఇప్పటికే రూ.15 కోట్ల నిధులు మంజూరు కావాలని ప్రభుత్వానికి నివేదిక పంపిన విషయాలపై సమీక్షించారు. మైనర్ కాల్వలపై 119 మరమ్మతు పనులకు రూ.10.68 కోట్లు నిధులు మంజూరయ్యాయన్నారు. ప్రస్తుతం అవన్నీ టెండర్ దశలో ఉన్నాయన్నారు. పంట కాల్వల మరమ్మతు పనులు, పూడికతీత



పనులు చేయడానికి ప్రభుత్వం 454 పనులు గుర్తించిందన్నారు. యుద్ధప్రాతిపదిక వాటిని చేపట్టేందుకు రూ.12.59 కోట్లు నిధులు జిల్లాకు మంజూరయ్యాయన్నారు. వరద ప్రభావంతో దెబ్బతిన్న పంట కాల్వలకు తాత్కాలిక మరమ్మతులు చేయడానికి 148 పనులు గుర్తించామన్నారు. రూ.7.75 కోట్ల నిధులు మంజూరయ్యాయన్నారు. ప్రస్తుతం వేసవి నేపథ్యంలో పంట కాల్వలు నీరు లేనందున మరమ్మతు పనులు వేగంగా ప్రారంభించాలన్నారు. ఈ సమావేశంలో సిపిఓ కె శ్రీనివాసరావు, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పక్కా గృహాలను పూర్తి చేయాలి: ఎంపిడివో

యర్రగొండపాలెం, మేజర్‌న్యూస్: మండలంలో పేదలు నిర్మించుకుంటున్న 287 పక్కా గృహాలను మే నెల ఆఖరి లోపు పూర్తి చేయాలని ఎంపీడీవో బండారు శ్రీనివాసులు హౌసింగ్ శాఖ సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. శనివారం యర్రగొండపాలెం పట్టణంలోని మండల పరిషత్ సమావేశ భవనంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన ఈ విషయాన్ని స్పష్టం చేశారు.ఈ సమావేశంలో గృహ నిర్మాణ శాఖ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గృహ నిర్మాణ శాఖ ఏఈ అంజిరెడ్డి మాట్లాడుతూ ప్రస్తుతానికి లక్ష్యంగా నిర్దేశించిన 287 గృహాలలో 80 గృహాలు పూర్తిగా నిర్మించబడ్డాయని, మిగిలిన 207 గృహాలు నిర్మాణంలో ఉన్నాయని తెలిపారు.త్వరితగతిన నిర్మాణాన్ని పూర్తి చేయాల్సిన అవసరం ఉందని అన్నారు.70 మంది లబ్ధిదారులకు అదనపు సాయం



కూడా మంజూరైనట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో ఎంపీడీవో శ్రీనివాసులు మాట్లాడుతూ మిగిలిన గృహాల నిర్మాణాన్ని నిర్దేశించిన సమయంలోగా పూర్తి చేయాలని,ఇందుకోసం హౌసింగ్ సిబ్బంది, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు సమన్వయంతో పనిచేయాలని సూచిం చారు. గృహ నిర్మాణాలలో ఆలస్యం జరిగితే, విధి నిర్వహణలో నిర్లక్ష్యం చేసిన వారి మీద కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సమావేశంలో పంచాయతీ కార్యదర్శులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లను బృందాలుగా ఏర్పాటు చేసి పనుల వేగాన్ని పెంచాలని సూచించారు.

# పి సి పి ఎన్ డి టి చట్టం అమలుపై సమీక్ష సమావేశం

బాపట్ల, మేజర్‌న్యూస్: జిల్లా రెవెన్యూ అధికారి గంగాధర్ గౌడ్ అధ్యక్షతన డిస్టిక్ లెవెల్ మల్టీ మెంబర్ అప్రాప్రియేట్ అధారిటీ బాపట్ల జిల్లా కమిటీ సమావేశం, ఏఆర్టి సరోగసి కమిటీ సమావేశం నిర్వహించడం జరిగినది. ఈ సమావేశంలో డిఆర్ఓ మాట్లాడుతూ స్కాన్ సెంటర్ల వారు ప్రభుత్వం నిబంధనలు పాటించాలని నిర్ధారణ పరీక్ష సంబంధించి ప్రభుత్వం నిర్దేశించిన నియమ నిబంధనలకు సంబంధించిన బోర్డులను నిర్నేత ప్రదేశాలలో ప్రదర్శించాలని ఆదేశించారు. బాపట్ల ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి వాణి మాట్లాడుతూ మెడికల్ షాపులు సంబంధించిన పేర్లు, బి ఫార్మసీ సర్టిఫికెట్లలో పేర్లు ఒకేలా ఉండేటట్లు చూసుకోవాలని, గర్భిణీ సంబంధించి ఆర్ సి హెచ్ పోర్టల్ లో ట్రాన్సుర్ ఇన్, ట్రాన్సుర్ అవుట్ సౌకర్యం కల్పించాలని దీనివలన గర్భిణీ స్త్రీ మరొక ప్రదేశం కి వెళ్ళినప్పుడు వారికి సేవలు అందించుటకు వీలు కలుగుతుందని మెడికల్ షాపుల




నందు అబార్షన్ సంబంధించిన కిట్లను గుర్తింపు పొందిన వైద్యుల ప్రిస్క్రిప్షన్ మీద అమ్మేలా చూడాలని డేకాయ్ ఆపరేషన్ రెగ్యులర్గా నిర్వహించాలని ప్రజలలో పి సి పి ఎన్ డి టి మీద లీగల్ అవేర్నెస్ కల్పించాలన్నారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిని డాక్టర్ ఎస్ విజయమ్మ ,డి సి హెచ్ ఎస్ డాక్టర్ మోజేష్ ఆర్ అహ్మద్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్, డ్రగ్ ఇన్స్పెక్టర్ విజయలక్ష్మి డాక్టర్ రామకృష్ణ హనుమాన్ ఎన్జీవో డాక్టర్ డేవిడ్ సల్మాన్, డాక్టర్ భూషణం, డాక్టర్ రాజేశ్వరి, డాక్టర్ మనోజ్, డిప్యూటీ డెమో బి మరియమ్మ, హెచ్ ఈ ఓ అరుణ పాల్గొన్నారు.



## మండల టాపర్ నిత్యను అభినందించిన తహశీల్దార్

దర్శి, మేజర్‌న్యూస్: పదో తరగతిలో అత్యుత్తమ ప్రతిభ కనపరిచిన నిత్యను తహసీల్దార్ యం.శ్రావణ్ కుమార్ అభినందించారు. ఇటీవల పదో తరగతి పరీక్ష ఫలితాలు విడుదల అయ్యాయి. అందులో 600కు 597 మార్కులను యారగూటి నిత్య సాధించి మండల టాపర్‌గా నిలిచింది. నిత్యను శాలువా, బొకే అందించి అభినందనలు తహసీల్దార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆమె తండ్రి రాజశేఖర్ రెడ్డి, జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ ఎగ్జాక్యూటివ్ మెంబెర్, మానవత స్వచ్ఛంద సంస్థ కన్వినర్ కె.శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

## వైఎస్ఆర్‌సిపి రాష్ట్ర గ్రీవెన్స్ జనరల్ సెక్రటరీగా పేరాల




నాగులుప్పలపాడు, మేజర్ న్యూస్: జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ఆపార్టి రాష్ట్ర గ్రీవెన్స్ జనరల్ సెక్రటరీగా నాగులుప్పలపాడు మండలం ఉప్పుగుండూరు గ్రామానికి చెందిన పేరాల చెన్నకేశవులును నియమించారు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ స్టేట్ గ్రీవెన్స్ సెల్ జనరల్ సెక్రెటరీగా నియమించినందుకు మాజీ మంత్రి మేరుగు నాగార్జునకు ప్రకాశం జిల్లా వై ఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, దర్శి శాసనసభ్యులు బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి, రాష్ట్ర నాయకులకు జిల్లాలోని ముఖ్య నాయకులకు పేరాల హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండి పార్టి అభివృద్ధికి కృషి చేస్తానని చెన్నకేశవులు తెలిపారు.

## టిడిపి గ్రామకమిటి ఎన్నిక



పామూరు, మేజర్‌న్యూస్: మండలంలోని గ్రామంలోని బలిజ పాలెం గ్రామంలో తెలుగుదేశం పార్టీ గ్రామ కమిటీ ఎన్నికలను నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ పామూరు మండల అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు సంస్థగత ఎన్నికలలో ముఖ్య అతిథిగా హాజరై ఎన్నికలు నిర్వహించారు. బలిజ పాలెం టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షులుగా రేగలగడ్డ కోటేశ్వరరావును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి క్లస్టర్ ఇంచార్జి అడుసుమల్లి ప్రభాకర్ చౌదరి, చుంచు కొండయ్య, మన్నం రమణయ్య, నున్న కమల్, నున్న మహేందర్ రావు, ఉమ్మడి శెట్టి ప్రసాద్, సానుమురి వెంకటేశ్వర్లు, బట్టంశెట్టి వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

# సర్వాంగ సుందరంగా "సరస్వతి నిలయం"






**ప్రధానోపాధ్యాయురాలు శ్రీదేవి ప్రత్యేక చొరవతో పాఠశాలకు కొత్త రూపురేఖలు**

**దాతల సహకారంతో అద్భుతంగా స్కూల్ వాతావరణం**

**ఉపాధ్యాయుల ప్రత్యేక బోధనతో విద్యార్థులకు మెరుగైన విద్య**

**ఎమ్మెల్యే దామచర్ల చొరవతో ఉచిత ఆర్వో ప్లాంట్ ఏర్పాటు**

**గ్రామస్తుల ప్రోత్సాహంతో పాఠశాల మరింత అభివృద్ధి**

**విశాలమైన క్రీడా ప్రాంగణం, క్రీడల్లో విద్యార్థుల అద్భుత ప్రతిభ**

**కార్పొరేట్ వసతి, విద్యకు ధీటుగా దూసుకెళ్తున్న "సరస్వతి నిలయం"**

కొత్తపట్నం, మేజర్‌న్యూస్ : కొత్తపట్నం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను అతికొద్ది కాలంలోనే ప్రధానోపాధ్యాయురాలు ఎం.శ్రీదేవి సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దింది. ఉపాధ్యాయులు, గ్రామస్తుల సహకారంతో పాఠశాలకు పూర్తిస్థాయిలో మౌలిక వసతులు కల్పించించారు. ప్రజా ప్రతినిధులు, జిల్లా అధికారులు నేతృత్వంలో పాఠశాలకు అదనపు వసతులు ఏర్పాటు చేశారు. 21.01.2002లో స్కూల్ అసిస్టెంట్ బయాలజీ ఉపాధ్యాయునిగా చేవూరులో బాధ్యతలు చేపట్టినప్పటి నుండి పొందూరు, కందుకూరు, కొత్తపట్నం స్కూల్ నందు ఇన్చార్జి హెచ్‌ఎంగా పనిచేస్తూ పరిపాలన నందు పూర్తిస్థాయిలో పట్టు సాధించారు. నవంబర్ 2023న కొత్తపట్నం హైస్కూల్ ఎఫ్ఏసి హెచ్‌ఎంగా బాధ్యతలు చేపట్టారు.

**దాతల సహకారంతో పాఠశాలకు కొత్త రూపు**

జిల్లాలోని 1450 మంది విద్యార్థులతో ప్రథమ స్థానంలో ఉన్న హైస్కూల్‌కు అనేక అరకొర వసతులతో కొట్టుమిట్టాడుతుండేది. వాటిని అధిగమించి పరిస్థితులు చక్కదిద్దడంలో సాధ్యమైనంత వరకు సఫలీకృతులయ్యారని గ్రామస్తులు చెబుతున్న మాట. వివిధ కారణాలతో నిలిచి పోయిన పనులకు నాడు - నేడుతో రూ 27 లక్షలతో పూర్తి చేయించారు. పాఠశాల ఆవరణలో మూడు లక్షల రూపాయలతో గ్రామస్తులు, ఉపాధ్యాయులను ప్రోత్సహించి గ్రామంలో వర్షపు నీరు స్కూల్లోనికి రానీయకుండా గేటు ఎత్తు పెంచడం, సరస్వతి విగ్రహానికి మరమ్మతులు చేయించారు. 200 మీటర్లు మేర నాపరాలు వేయించడం చేయించారు. పీఎం శ్రీ క్రింద రూ4:30లక్షల రూపాయలతో 200 మీటర్లు, 100 మీటర్లు, వాలీబాల్ కోర్ట్ పనులు హెచ్‌ఎం హయాంలోనే జరిగాయి. 2024 విద్యా సంవత్సరం ప్రారంభంలో క్రీడా విభాగం నందు రాష్ట్ర స్థాయి ఫుట్బాల్ (హిందూపూర్) కబడ్డి (బాపట్ల) సాఫ్ట్బాల్





(గుంటూరు) కరాటే (అనంతపురం)కు విద్యార్థులను పంపి పాఠశాలకు గుర్తింపు తీసుకొచ్చారు.

**పదిలో విద్యార్థులు అద్భుత ఫలితాలు**

2023 విద్యా సంవత్సరంలో పదవ తరగతి ఫలితాల్లో 80 శాతం, 2024 నందు 88 శాతం ఉత్తీర్ణత సాధించారు. విద్యార్థులు తల్లిదండ్రుల, జిల్లా అధికారుల మన్ననలను పొందగలిగారు. ఉపాధ్యాయులు అందించే క్రమశిక్షణతో కూడిన విద్యతోనే ఇది సాధ్యమైయ్యిందని విద్యార్థులు తల్లిదండ్రులు స్కూల్‌ను అభినందిస్తున్నారు. అలాగే పాఠశాలలో విద్యుత్ అసౌకర్యం కలుగుతుంటే అధికారులను సంప్రదించి పవర్ సప్లై ఆటంకం కలగనివ్వకుండా మూడున్నర లక్షల విలువచేసే ట్రాన్స్ఫార్మర్ను ఉచితంగా అధికారులచే మంజూరు చేయించడంలో సఫలీకృతులయ్యారు.

**ఎమ్మెల్యే దామచర్ల చొరవతో ఉచిత వాటర్ ప్లాంట్**

మెగా పేరెంట్స్ డేకు ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ అధ్యక్షతన పాఠశాల సమస్యలు దృష్టికి తీసుకుని వెళ్లి విద్యార్థులు తాగునీటికు ఇబ్బంది పడుతున్నారని తెలియజేయగా ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ నేతృత్వంలో దేవి సీఫుడ్ సహకారంతో మూడున్నర లక్ష విలువచేసే ఉచిత ఆరో ప్లాంట్‌ను బిగించడం జరిగింది. డ్రాప్ ఔట్స్ సంఖ్య తగ్గించడం కోసం ఉపాధ్యాయులను కమిటీలు గా నియమించి గ్రామాల్లో నికి పంపించి విద్యార్థులను బడికి వచ్చే విధంగా చేయించ గలిగారు.

**మధ్యాహ్న భోజనం అద్భుతం...**

జిల్లా విద్యాశాఖ అధికారులు పాఠశాల తనిఖీ సమయంలో మధ్యాహ్న భోజన పథకం, నిర్వహణ తీరు సంతృప్తిని పరిచింది. ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ నేతృత్వంలో పార్టీ నాయకులు ఆధ్వర్యంలో పాఠశాల యాజమాన్య కమిటీ ఎన్నిక ప్రశాంతంగా నిర్వహించి గ్రామస్తులు అధికారులు పొందగలిగారు. కొన్ని సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్న విద్యుత్ బకాయి 1,40,000ను ప్రభుత్వం మంజూరు చేసి విద్యుత్ శాఖ అధికారులకు బిల్లు చెల్లించడం ఈహెచ్ఎం హయాంలో జరగడం విశేషం. విద్యార్థులను క్రమశిక్షణలో ఉంచి సమయానికి పాఠశాలకు హాజరయ్యే విధంగా విద్యార్థులలో మార్పు తీసుకు రాగలిగారు. పాఠశాలలో 52 మంది ఉపాధ్యాయులు ఉన్నప్పటికీ వారందరినీ ఐకమత్యంగా ఉంచి వారి సహకారం ఎస్ఎంసి చైర్మన్ వంశీకృష్ణా రెడ్డి సహకారంతో ఇలాంటి పొరపాట్లు లేకుండా ఈ రెండు సంవత్సరాల పాటు ఎఫ్ఏసి హెచ్ఎం మనం శ్రీదేవి పాఠశాలను అన్ని హంగులతో తీర్చిదిద్దడంలో సఫలీకృతమయ్యారని గ్రామస్తుల, పూర్వ విద్యార్థులు తల్లిదండ్రులు నుండి ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి.

**అందరు మెచ్చే ఉపాధ్యాయురాలు ఉష**



వి.ఉష. భౌతికశాస్త్ర ఉపాధ్యాయిని. ఎఫ్ఏసి హెచ్‌ఎంగా ఎం. శ్రీదేవి బాధ్యతలు చేపట్టినప్పటి నుండి పాఠశాలలో మంచి వాతావరణాన్ని కల్పించారు. మధ్యాహ్న భోజన పథకంలో ప్రతి విద్యార్థి పాఠశాలలో తినే విధంగా ఉపాధ్యాయులను కమిటీలుగా ఏర్పాటు చేసి అందర్నీ బడిలోనే భోజనం తినే విధంగా చేశారు. ఉపాధ్యాయుల మధ్య వర్గాలు, గ్రూపులు లేకుండా సహృద్భావంతో మంచి వాతావరణాన్ని కల్పించి పాఠశాలలో ఏ కార్యక్రమం జరిగినా అందరూ పాల్గొనే విధంగా చూడ గలగడంలో సఫలీకృతులయ్యారు. మరచి పోయిన క్రమశిక్షణను విద్యార్థులుకు నేర్పించి పాఠశాలకు ప్రతిరోజు హాజరయ్యే విధంగా చూడగలిగారు.

## నగర పంచాయతీ కమిషనర్‌ను మర్యాదపూర్వకంగా కలసిన టిడిపి నాయకులు



పొదిలి, మేజర్ న్యూస్: పొదిలి నగర పంచాయతీ కమిషనర్ గా బాధ్యతలు చేపట్టిన కేఎల్ఎన్ నారాయణరెడ్డిని శనివారం నగర పంచాయతీ కార్యాలయంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి గునుపూడి భాస్కర్, మాజీ ఉపసర్పంచ్ షేక్ జిలాని భాష, టిడిపి నాయకులు సామి రాజా, గునుపూడి కృష్ణ, కారంశెట్టి కిషోర్, రావూరి ప్రసాద్, వరికుంట వెంకటేశ్వర్లు, ఖాదర్ బాషా తదితరులు మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం శాలువాలు కప్పి, పూల బొకే అందించి ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. నగర పంచాయతీ అభివృద్ధికి గట్టి కృషి చేయాలని వారు కోరారు.

## డిబోర్‌ను ప్రారంభించిన దేవిరెడ్డి రాజారామిరెడ్డి



హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని వాలిచర్ల పంచా యతీలోని ఎస్సీ కాలనీలో కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి సహకారంతో ఆర్డబ్ల్యూఎస్ నిధుల కింద మంజూరైన బోర్లను తెలుగుదేశం పార్టీ నాయకులు దేవి రెడ్డి రాజారామిరెడ్డి బటన్ నొక్కి బోరు ద్వారా నీటిని విడుదల చేయడం జరిగింది.కార్యక్రమంలో తెలుగుదేశం కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.




## వాకర్స్ సేవలు అభినందనీయం: సిఐ

చీరాల, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని చీరాల బాయ్స్ హైస్కూల్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో దర్బార్ రోడ్డులోని మహాలక్ష్మి అమ్మవారి చెట్టు వద్ద ఉచిత మజ్జిగ చలివేంద్రం ఏర్పాటుచేసారు. ఒకటో పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ యస్.సుబ్బారావు కార్యక్రమానికి విచ్చేసి చలివేంద్రం ప్రారంభించారు. సీఐ మాట్లాడుతూ వాకర్స్ అసోసియేషన్ వారు ముందుచూపు ఆలోచనతో ఏర్పాటు చేసిన చలివేంద్రం ద్వారా ఇతర గ్రామాల నుండి వచ్చే పాదచారులకు, వెహికల్స్ మీద, ఆటోలలో వచ్చే వారికి వేసవి దాహం తీర్చడం అభినందనీయమన్నారు. భవిష్యత్‌లో కూడా ప్రజలకు ఉపయోగపడే మరెన్నో సేవాకార్యక్రమాలు చేయాలని కోరారు. కార్యక్రమంలో ప్రెసిడెంట్ పోలుదాసు రామకృష్ణ, చారగుళ్ళ గురుప్రసాద్, గ్రంధి నారాయణమూర్తి, శీరాం రమేష్, మధు, గుద్దంటి రమేష్, రాఘవరావు, సుభాషిణి, పెనుగొండ శ్రీనివాసరావు, సుబ్బారావు, సత్యనారాయణ, శ్రీనివాసరావు, బ్రహ్మానందం, వాకింగ్ మిత్రులు, పాదచారులు పాల్గొన్నారు.

## ఆధునిక వైవాహిక జీవితానికి అర్ధనారీశ్వరతత్వం ఆదర్శం

**ఆధ్యాత్మిక ఉపన్యాసకులు పొన్నూరు వెంకట శ్రీనివాసులు**

ఒంగోలు, మేజర్‌న్యూస్: ఆధునిక వైవాహిక జీవితానికి పార్వతీ పరమేశ్వరుల అర్ధనారీశ్వరతత్వం ఆదర్శంగా నిలుస్తుందని ప్రకాశం జిల్లా రచయితల సంఘం అధ్యక్షులు, ప్రముఖ ఆధ్యాత్మిక ఉపన్యాసకులు పొన్నూరు వేంకట శ్రీనివాసులు అన్నారు. రెంటచింతల సీతామహాలక్ష్మి పేరుతో మార్కాపురంలోని మార్కండేయస్వామి దేవస్థానంలో ఏర్పాటుచేసిన స్మారక ఉపన్యాసంలో పొన్నూరు వేంకట శ్రీనివాసులు "అర్ధనారీశ్వరతత్వం - ఆధునిక వైవాహిక జీవితం" అనే అంశంపై ప్రసంగించారు. సృష్టి ప్రారంభంలోనే పరమేశ్వరుడు పార్వతి దేవికి తన శరీరంలో అర్ధం భాగాన్ని ఇచ్చి కలియుగంలో భార్యాభర్తల అనుబంధానికి ప్రతీకగా నిలిచారని అన్నారు. కొత్తగా వివాహమైన నూతన దంపతులు అర్ధనారీశ్వర తత్వాన్ని అవగాహన చేసుకోవడం ద్వారా నిండు నూరేళ్లు భార్యాభర్తలు రెండు శరీరాలు ఒక ఆత్మగా గడపవచ్చని అన్నారు. అటువంటి కుటుంబాల వల్ల కుటుంబ శ్రేయసే కాకుండా, సమాజ శ్రేయస్సు, ప్రపంచ శ్రేయస్సు కూడా ముడిపడి ఉంటాయన్నారు. ఉపన్యాసం అనంతరం కార్యక్రమ నిర్వాహకులు రెంటచింతల అంబయ్య శాస్త్రి, సీనియర్ అడ్వకేట్ పురాణం సుబ్రహ్మణ్యం ఉపన్యాసకులు పొన్నూరు వేంకట శ్రీనివాసులును ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ సాహితీవేత్తలు కె.వి.రమణారెడ్డి, రఫీ, ఎం.వి. రమణ, తోట శ్రీనివాసరావు, ఐటిఐ కాలేజీ లెక్చరర్ డి. మధుసూదనరావు, మూర్తి తదితరులు పాల్గొన్నారు.



సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల

# ఆడ శిశువును కాపాడదాం... సృష్టిని రక్షిద్దాం

కనిగిరి, మేజర్‌న్యూస్: సమాజంలో రోజురోజుకు తగ్గిపోతున్న బాలికల శాతాన్ని పెంచాలనే లక్ష్యంతో ప్రభుత్వం గర్భస్థ శిశు లింగ నిర్ధారణ నిషేధ చట్టాన్ని ప్రవేశపెట్టిందని దీనిని పటిష్ఠంగా అమలు చేసే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని మున్సిపాలిటీ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్, డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ ఏ.సృజన అన్నారు. శనివారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పిసి-పిఎన్‌డిటి యాక్ట్ సబ్ డివిజనల్ లెవిల్ మల్టీ మెంబర్ అప్రాప్రియేట్ అథారిటీ ఆధ్వర్యంలో ఎఎన్ఎం, ఆశా కార్యకర్తలకు గర్భస్థ శిశు లింగ నిర్ధారణ నిషేధ చట్టంపై




అవగాహన కల్పించారు. ఈసందర్భంగా డాక్టర్ సృజన మాట్లాడుతూ భ్రూణ హత్యలు అరికట్టడానికి ప్రభుత్వం 1994లో గర్భస్థ శిశు లింగ నిర్ధారణ నిషేధ చట్టం (పిసిపి ఎన్ డిటి యాక్ట్ 94) తీసుకొచ్చిందన్నారు. దీనిని పటిష్ఠంగా అమలు చేయడంలో ఎఎన్ఎం, ఆశా కార్యకర్తలు పాత్ర కీలకమైందని ఈ చట్టాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని ఆమె పేర్కొన్నారు. ఈ సందర్భంగా పిసిపి ఎన్‌డిటి యాక్ట్ కమిటీ సభ్యులు, మున్సిపాలిటీ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ మాట్లాడుతూ గర్భస్థ లింగ నిర్ధారణ పరీక్షలు చట్టరీత్యా నేరమని సూచించారు. ఈ కార్యక్రమంలో పిసిపి ఎన్‌డిటి యాక్ట్ కమిటీ సభ్యులు, బంగారు బాల్యం కమిటీ సభ్యులు గుడ్ హెల్ప్ ఫౌండేషన్ రమేష్ బాబు, ఎఎన్ఎంలు, ఆశా కార్య కర్తలు, ఆరోగ్య శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తమిళనాడు, కేరళ ఆర్ఎస్ఎస్ ఇంఛార్జిని కలసిన అప్పిశెట్టి



గిద్దలూరు, మేజర్‌న్యూస్: తిరుపతి జిల్లా పర్యటన శ్రీ బాలాజీ దర్శనము అనంతరము పుంగనూరు అసెంబ్లీ కన్వీనర్ మదన్ మోహన్ తిరుపతి పర్యటనకు వచ్చిన తమిళనాడు, కేరళ రాష్ట్రాల ఆర్ఎస్ఇన్చార్జి ఆసీస్ కుమార్‌ను పుంగనూరు అసెంబ్లీ భారతీయ జనతా పార్టీ కన్వీనర్ మదన్ ఇంట్లో గిద్దలూరు పట్టణ బీజేపీ అధ్యక్షులు అప్పిశెట్టి ఉదయ్ శంకర్ మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా గత మూడురోజులు క్రితము జమ్మూ కాశ్మీర్‌లో జరిగిన ఉగ్రదాడి 29 మంది హిందూ పౌరుల ఊచకోత జరగడం చాల బాధాకరం అని, కేంద్ర ప్రభుత్వం వెంటనే ఉగ్రముకలను గుర్తించి చర్యలు తీసుకోవడం చాలా సంతోషం అని, అంతే కాకుండా కేంద్ర హోం మంత్రి అమిత్ షా భారత్‌లో ఉన్న పాకిస్థాన్ పౌరుల వీసాలు రద్దు చేయడము వెంటనే తక్షణం పాకిస్థాన్‌కు పంపాలని రాష్ట్రాల ముఖ్యమంత్రులకు ఆదేశాలు ఇవ్వడం హర్షణీయమన్నారు.

## మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలి




టంగుటూరు, మేజర్‌న్యూస్: మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి దేవసేన కుమారి పేర్కొన్నారు. శనివారం టంగుటూరులో బీసీ కార్పొరేషన్ వారి ఆధ్వర్యంలో నిర్వహించనున్న ఉచిత కుట్టు శిక్షణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ స్త్రీలు నేటి సమాజంలో పురుషులకు దీటుగా అన్ని రంగాలలో ఉద్యోగ బాధ్యతలు నిర్వహిస్తున్నారని తెలిపారు. అలాగే ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కార్యక్రమం ద్వారా స్త్రీలు బట్టలు కుట్టడం నేర్చుకుని దాని ద్వారా ఆదాయం సంపాదించుకోవచ్చునని తెలిపారు. ఈ అవకాశాన్ని టంగుటూరు మహిళలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు బెజవాడ వెంకటేశ్వర్లు ఏపీఎం బొర్రా సుబ్బారావు, మహిళా నాయకురాలు తోకల భారతి, సీసీలు, బీసీ కార్పొరేషన్ సిబ్బంది, మహిళా సమాఖ్య అధ్యక్షులు, వివోఏలు పాల్గొన్నారు.

## మట్టి నమూనాల సేకరణపై రైతులకు అవగాహన




పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: మండలంలోని చిన్నగుడిపాడు గ్రామంలో వ్యవసాయ శాఖ వారు మట్టి నమూనాల సేకరణపై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి డి.జవహర్ లాల్ నాయక్ మాట్లాడుతూ 2025-26 ఆర్థిక సంవత్సరానికి మండలానికి 668 మట్టి నమూనాలు సేకరణ చేయడానికిప్రభుత్వం వారు ఆదేశాలు ఇవ్వడం జరిగింది. కాబట్టి ఈ మట్టి నమూనాలను అన్ని గ్రామాలలో గ్రామ వ్యవసాయ సహాయకుల ద్వారా మట్టి నమూనాలను మే 10వ తేది లోపు సేకరణ చేసి ల్యాబ్‌కి పంపించడం జరుగుతుంది. గత రెండు సంవత్సరాలు మట్టి పరీక్షలు చేపించికొని రైతులు తప్పనిసరిగా చేపించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వి.ఏ.ఏ హరిజన నాయక్, రైతులు పాల్గొన్నారు.

## ఉగ్రవాదులను కఠినంగా శిక్షించాలి: మిరియం



ఉలవపాడు, మేజర్‌న్యూస్: జమ్ముకాశ్మీర్‌లో అన్యం పుణ్యం తెలియని అమాయక ప్రజలను అతి కిరాతకంగా హత్య చేసిన ఉగ్రవాదులను కఠినంగా శిక్షించాలని 139 బీసీ కులాల జేపీసీ రాష్ట్ర చైర్మన్ మిరియం శ్రీనివాసులు శనివారం తెలిపారు. కేంద్ర ప్రభుత్వం హత్యలకు పాల్పడిన ఉగ్రవాదుల పట్ల కఠినంగా వ్యవహరించి, వారికి సహక రించిన దేశాన్ని గుణపాఠం చెప్పాలని తెలిపారు. ఉగ్రవాదులను పట్టుకుని బహిరంగంగా ప్రజల సమక్షంలో శిక్షించే విధంగా కేంద్రం చర్యలు తీసుకోవాలని, హిందు వులు అనగానే హత్యలు చేయటం ఉగ్రవాదులకు తగదని, ఏ మతస్తుడైనా ప్రాణం ఒకటేనన్నారు. ప్రభుత్వం ఉగ్రవాదుల పట్ల కఠినంగా వ్యవహరించకపోతే రానున్న రోజుల్లో ప్రజలు తీవ్ర ఆందోళనకు గురవుతారని అలాంటి భయాన్ని పోగొట్టే విధంగా కేంద్రం చర్యలు తీసుకోవాలని శ్రీనివాసులు తెలిపారు.

## ఓమెగా హెల్త్‌కేర్ ప్రైవేట్ లిమిటెడ్ ప్లేస్‌మెంట్ డ్రైవ్



మార్కాపురం, మేజర్‌న్యూస్: జార్జ్ ఫార్మసీ కళాశాలలో ప్రముఖ సంస్థ ఓమెగా హెల్త్‌కేర్ ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో ప్లేస్‌మెంట్ డ్రైవ్ నిర్వహించబడింది. విద్యార్థుల భవిష్యత్తు అభివృద్ధి దృష్ట్యా చేపట్టిన ఈ కార్యక్రమం విజయవంతంగా సాగింది. విద్యార్థుల ఎంపిక కోసం లిఖిత పరీక్షలు, వ్యక్తిగత ఇంట ర్వ్యూలు నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమాన్ని ఓమెగా హెల్త్‌కేర్ సంస్థ హెచ్ఆర్ మనోజ్ కుమార్ సజావుగా నిర్వహించారు. ఈ ఎంపిక ప్రక్రియలో మొత్తం 40 మంది విద్యార్థులు ఎంపిక య్యారు. ఎంపికైన విద్యార్థులకు సంస్థ ఉద్యోగ అవకాశాలు కల్పించనుంది.ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఆదిమూలపు సతీష్, ప్రిన్సిపాల్ డాక్టర్ వై.జయరావు, బోధనా సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్ మాట్లాడుతూ, "విద్యా ర్థులకు శ్రేష్ఠమైన ఉపాధి అవకాశాలు అందించడమే మా కళాశాల ప్రధాన లక్ష్యంగా ఉంది. జార్జ్ ఫార్మసీ కళాశాల భవిష్యత్తులో మరిన్ని సం స్థల ప్లేస్‌మెంట్ డ్రైవ్‌లు నిర్వహించి, విద్యార్థుల కెరీర్ అభివృద్ధికి కృషి చేయనున్నట్లు తెలియజేశారు.

## ఉపాధి పనులను ఎంపీడీవో పరిశీలన



టంగుటూరు, మేజర్‌న్యూస్: మండలంలోని అనంతవరం గ్రామంలో జరుగుతున్న ఉపాధి పనులను మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి దేవసేనకుమారి శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉపాధి పనులలో ఎలాంటి అవకతవకలు జరగకుండా పనులు సక్రమంగా నిర్మించాలని కూలీలకు తెలిపారు. వేసవికాలం దృష్ట్యా ఉపాధి కూలీలకు ఓఆర్ఎస్ ప్యాకెట్లను ఎంపీడీవో దేవసేనకుమారి కూలీలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధి సిబ్బంది ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

## జూనియర్ సివిల్ జడ్జి ఏ.ఓంకార్ ఆకస్మిక తనిఖీ



గిద్దలూరు, మేజర్‌న్యూస్: ఖైదీలను ఉంచే రూములను, అందు లోని సదుపాయాలను పరిశీలించారు. సరుకుల నాణ్యతను పరిశీలించి, అందుచున్న సదుపాయాలను విచారణలో ఉన్న ఖైదీలతో మాట్లాడి సంతృప్తి వ్యక్తం చేశారు. వారిపై ఉన్న కేసుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. సొం తంగా న్యాయవాదిని పెట్టుకునే ఆర్థిక స్తోమత లేని వారికి, వారి కేసును వాదించడానికి ఉచి తంగా న్యాయవాదిని, న్యాయ సేవాధికార సంస్థ ద్వారా పొందవచ్చునన్నారు. అందుకు అర్జీ పెట్టుకోవాలన్నారు. వారికి అరెస్టు, బెయిల్, ఉచిత న్యాయ సహాయం గురించి తెలియజే శారు.తప్పులు చేస్తే అవి నేరాలు అవుతాయని, ఆవేశం అనర్థదాయకమని, తరువాత పశ్చా త్తాప పడితే ప్రయోజనం ఉండదన్నారు. ఈ కార్యక్రమంలో సబ్ జైల్ సూపరిండెంట్ యు.లింగారెడ్డి, లీగల్ ఎయిడ్ కౌన్సిల్ ఫాజిల్, పారా లీగల్ వాలంటీర్ అద్దంకి మధుసూ ధనరావు, సబ్ జైలు సిబ్బంది, విచారణలో ఉన్న ఖైదీలు పాల్గొన్నారు. కార్య నిర్వాహక చైర్మన్, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ వారి ఆదేశముల మేరకు మే నెల 10వ తారీ కున జరగవలసిన జాతీయ లోక్ అదాలత్ జులై నెల 5వ తారీకుకు వాయిదా పడిందని ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఏ.ఓంకార్ ఒక ప్రకటనలో తెలియజేశారు.

## టోల్ ప్లాజా వద్ద ఎస్ఐ వాహనాలు తనిఖీ



టంగుటూరు, మేజర్‌న్యూస్: జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ ఆదేశాల మేరకు ఒంగోలు డి.ఎస్.పి రాయపాటి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో సింగరాయకొండ సిఐ సిహెచ్ హజరత్తయ్య పర్యవేక్షణలో శనివారం టంగుటూరు టోల్ ప్లాజా వద్ద ఎస్సై వి.నాగమల్లేశ్వరరావు తన సిబ్బందితో పలు వాహనాలను, ప్రజలను తనిఖీ చేస్తూ వారి వద్దనున్న బ్యాగులలో అనుమానిత వస్తువులు ఏమైనా ఉన్నాయని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐవి నాగమల్లేశ్వరరావు వాహనదారులతో మాట్లాడుతూ వాహనదారులు తమ వాహనాలలో ఎలాంటి అనుమతి లేని వస్తువులను తీసుకెళ్ల కుండా సురక్షితంగా తమ గమ్యాలను చేరుకోవాలని తెలిపారు.

## బాల్య వివాహాల నియంత్రణ మనందరి బాధ్యత




సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: బాల్య వివాహాల నిషేధం, బాలికల అక్రమ రవాణా, బాలికలపై అత్యాచారాల నిర్మూలన, తదితర వాటిపై గ్రామ స్థాయిలో తల్లిదండ్రులను మరింతగా చైతన్య పరచాలని సంతనూతలపాడు ఎంపీడీవో డి.సురేష్ బాబు పేర్కొన్నారు. సంతనూతలపాడు మండల పరిషత్ కార్యాలయంలో శనివారం జరిగిన కిషోర్ వికాసం పై జరిగిన శిక్షణ కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. ఈ కార్యక్రమానికి ఎంఈఓ.డి వెంకా రెడ్డి అధ్యక్షత వహించారు. బాలికలకు విద్య, ఆరోగ్యం, పరిశుభ్రత, మంచి పోషక విలువలు గల ఆహారం తీసుకొనుట తదితర అంశాలపై సమావేశంలో ఎంపీడీవో సురేష్ బాబు సమీక్షించారు. కిషోర్ వికాసంపై ప్రతి గ్రామపంచాయతీ పరిధిలో ఐసిడిఎస్ సిబ్బంది, మహిళా పోలీసులు, ఆశా వర్కర్లు, తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని ఎంపీడీవో సురేష్ బాబు కోరారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్లు నాగలక్ష్మి, పార్వతి బాయ్‌లు, మండల స్థాయిలో అంగన్వాడీ టీచర్లు, ఆశ వర్కర్లు, సచివాలయం, వెలుగు సిబ్బంది పాల్గొన్నారు.

## వైభవంగా గూడవల్లి బాడవ తిరణాళ్ళ



చెరుకుపల్లి, మేజర్ న్యూస్: మండలంలోని గూడవల్లి గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీవల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి తిరునాల మహోత్సవ అత్యంత వైభవంగా జరిగింది. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని మొక్కుబడులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా గూడవల్లి గౌడ పాలెంలో అనగాని యువసేన ఆధ్వర్యంలో భారీ కరెంటు ప్రభ ను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల పరిషత్ ఉపాధ్యక్షులు గడ్డిపాటి వెంకటేశ్వరరావు, మండల తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు వీరంకి వెంకట శివ, మాజీ సర్పంచ్ వీరంకి సాంబశివరావు, వీరంకి శివరామ కోటేశ్వరరావు, విజ్ఞేశ్వర గౌడ్ యూత్ సభ్యులు, గేవా గ్రూప్ సభ్యులు గూడవల్లి గ్రామ ప్రజలు తదితరులు తిరునాళ్ళ మహోత్సవ కార్యక్రమం లో పాల్గొన్నారు.

## వేసవి విజ్ఞాన శిబిరం

మార్కాపురం రూరల్, మేజర్‌న్యూస్: పట్టణంలోని స్థానిక శాఖ గ్రంథాలయం నందు ఈనెల 28వ తేదీ నుండి జూన్ నెల ఆరవ తేదీ వరకు వేసవి విజ్ఞాన శిబిరంను నిర్వహించడం జరుగుతుందని గ్రంథాలయ అధికారి జీవి శివారెడ్డి ప్రకటనలు తెలిపారు. ఈ శిబిరము నందు ఆటపాటలు, పుస్తక పఠనం, స్పోకెన్ ఇంగ్లీష్, చిత్రలేఖనం, సంగీతం, చదరంగము, నృత్యం తదితర కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని కావున ఈ సదవకాశమును విద్యార్థిని విద్యార్థులు సద్వినియోగపరచుకోవాలని గ్రంథ పాలకులు జీవి శివారెడ్డి తెలిపారు.

# బాలికలు, మహిళల ఉజ్వల భవిష్యత్తు కోసమే "కిశోరి వికాసం"

**ఇంచార్జి ఎంపీడీవో వి శ్రీనివాసరావు**



చీమకుర్తి, మేజర్‌న్యూస్: యుక్త వయసులో ఉన్న బాలికలు, మహిళల ఉజ్వల భవిష్యత్తుకు కిశోరి వికాసం కార్యక్రమం ఎంతో దోహదపడు తుందని ఇన్చార్జ్ ఎంపీడీవో వజ్జా శ్రీనివాసరావు పేర్కొన్నారు. శనివారం చీమకుర్తి మండల పరిషత్ కార్యాలయంలో కిశోరి బాలికలకు స్పెషల్ సమ్మర్ క్యాంప్‌ను మద్దిపాడు, ఐసీడీఎస్ ప్రాజెక్ట్, సీడీపీవో ఆధ్వ ర్యంలో నిర్వహించారు. చీమకుర్తి మండలంలోని గ్రామాలలో15-18 సంవత్సరాలలోపు పిల్లలకుజీఎన్ఎమ్, ఏఎన్ ఎం.,ఆశా వర్కర్లు, అంగన్వాడి కార్యకర్తలు, విఓఏ లు మే నెల 2 వ తేదీ నుండి జూన్10 వ తేదీ వరకు వారానికి రెండు రోజులు అనగా మంగళవారం, శుక్రవారం కిశోరి వికాసం కార్యక్రమాన్ని ప్రతి గ్రామం లో నిర్వహించాలని ఇంచార్జ్ ఎంపీ డీవో వి.శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమాలను నిర్వహించడం ద్వారా బాలికలపై జరుగుతున్న అత్యా చారాలు బాలికల అక్రమ రవాణా బాల్య వివాహాలు భ్రూణహత్యలు మొదలైన వాటిని నిర్మూలించేందుకు బాలికల్లో అవగాహన కల్పించేందుకు ఈ కార్యక్రమం తోడ్పడుతుందని ఐ సి డి ఎస్ సూపర్వైజర్స్ ఆర్.పిచ్చమ్మ తెలియజేశారు. అర్బన్ డాక్టర్ ఎం. బేబీ రాణి మాట్లాడుతూ ఆరోగ్యం పట్ల బాలికల అవగాహనతో ఉండేలా మహిళ సంరక్షణ కార్య దర్శులు గ్రామంలో జరిగే కిశోర వికాసం కార్యక్రమంలో ప్రతి బాలి కకు తెలియజేయాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో వెలుగు సీ.సీ., విద్యాశాఖ, జీఎన్ఎమ్, అంగన్వాడి కార్యకర్తలు వి ఓ ఏ ఎస్ లు., హెల్త్ స్టాఫ్ ఐసిడిఎస్ సూపర్వైజర్స్ ప్రమీల, పిచ్చమ్మ, దేవసేన తది తరులు పాల్గొన్నారు.

## టిడిపి దూబగుంట అధ్యక్షుడిగా దయిండే శివశంకర్



పామూరు, మేజర్‌న్యూస్: తెలుగుదేశం పార్టీ దూబగుంట గ్రామ కమిటీ అధ్యక్షుడిగా దయిండే శివశంకర్ ఎన్నికయ్యారు. శుక్రవారం రాత్రి మండలంలోని దూబగుంట గ్రామంలో టిడిపి సంస్థాగత ఎన్నికలు జరిగాయి. ఈ సమావేశానికి తెలుగుదేశం పార్టీ పామూరు మండల అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. గత రెండు సార్లు వరుసగా అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైన నాటి నుంచి నేటి వరకు పంచాయతీ ప్రజలకు అండగా ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి నాంది పలకడంతో మరోమారు మూడోసారి దయిండే శివశంకర్ దూబగుంట గ్రామ కమిటీ అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కార్యక్రమంలో టిడిపి నేతలు అదుసుమల్లి ప్రభాకర్ చౌదరి, సయ్యద్ అమీర్ బాబు, గుంటుపల్లి శ్రీనివాసులు, యుర్రి కోటిరెడ్డి, పోతురాజు వెంకట్రావు, మన్నం రమణయ్య, పోతురాజు వెంకట నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ఉగ్రకు పెళ్లి పత్రిక అందించిన కోటపాటి



పామూరు, మేజర్‌న్యూస్: మండలంలోని బొట్లగూడూరు గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కోటపాటి జనార్దన్ రావు కుమార్తె లక్ష్మి వివాహానికి ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర నరసింహారెడ్డిని ఆహ్వానించారు. శనివారం కనిగిరిలోని ఉగ్ర నివాసంలో కలిశారు. మే 10న జరగనున్న వివాహ మహోత్సవానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించాలని కోరుతూ ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డికి పెళ్లి పత్రిక అందజేశారు. ఈ కార్యక్రమంలో కనిగిరి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ యారవ రమా శ్రీనివాస్, విశ్రాంత ఉపాధ్యాయులు గల్లా చెన్నయ్య, టిడిపి నాయకులు కోటపాటి నరసింహారావు, గుర్రాల నాగేశ్వరరావు పాల్గొన్నారు.

## నేడు పన్నులు చెల్లించేందుకు మున్సిపల్ కార్యాలయంలో ప్రత్యేక కౌంటర్లు

**మున్సిపల్ కమిషనర్ వై.రామకృష్ణయ్య**



చీమకుర్తి, మేజర్‌న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం జీవో ఎంఎస్ నెంబర్ 66 ప్రకారం 2024-2025 ఆర్థిక సంవత్సరమునకు బకాయి దారులకు ఇంటి పన్నులు, ఖాళీస్థలం పన్నులపై 50శాతంవడ్డీ రాయితీ ఇవ్వబడునని, 2025-26 ఆర్థిక సంవత్సరానికి ఇంటి పన్నులు, ఖాళీస్థలం పన్నులపై 5 రాయితీగలదని ఈ అవకాశం ఏప్రిల్ 31వ తేదీ వరకు మాత్రమేనని, కావున పన్ను చెల్లింపుదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ కమిషనర్ వై రామకృష్ణయ్య ఒక ప్రకటనలో తెలిపారు 27వ తేదీ ఆదివారం సెలవు అయినప్పటికీ, పన్నులు పట్టించుకు నేందుకు మున్సిపల్ కార్యాలయంలో ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేయడం జరిగిందని, ఉదయం 9 గంటల నుండి సాయంత్రం ఏడు గంటల వరకు ప్రత్యేక కౌంటర్లు అందుబాటులో ఉంటాయని, ఈ అవకాశం కేవలం ఏప్రిల్ 30 తేదీ వరకు మాత్రమేనని, 50% వడ్డీ రాయితీ, ప్రస్తుత ఆర్థిక సంవత్సర పన్నులపై 5 ఐదు శాతం రాయితీ పొందండి. సకాలంలో పన్నులు చెల్లించి చీమకుర్తి మున్సిపాలిటీ అభివృద్ధికి సహకరిం చాలని మున్సిపల్ కమిషనర్ రామకృష్ణయ్య కోరారు.

## క్విస్ కళాశాలలో పర్యావరణ పరిరక్షణ గతివిధి

**- పర్యావరణ పరిరక్షణపై విద్యార్థులకు అవగాహన -**



ఒంగోలు, మేజర్‌న్యూస్: ఒంగోలులోని క్విస్ ఇంజనీరింగ్ కళాశాలలో పర్యావరణ పరి రక్షణ గతివిధి కార్యక్రమాన్ని శనివారం నిర్వ హించారు. కళాశాలలోని రామానుజన్ సెమినార్ హాల్‌లో కార్యక్రమాన్ని నిర్వహించి నట్లు విద్యాసంస్థల అధినేత డాక్టర్ సూర్య కల్యాణ్ చక్రవర్తి, ఎగ్జిక్యూటివ్ వైస్ ఛైర్మన్ డాక్టర్ గాయత్రి తెలియజేశారు. కళాశాలకు చెందిన 600మంది విద్యార్థులు ఈఅవగాహన కార్యక్ర మంలో పాల్గొని పర్యావరణ పరిరక్షణ, ప్లాస్టిక్ నిషేధం, చెట్లు పెంచడం తదితర అంశాలపై మాట్లాడారు. అద్భుతంగా ప్రసంగం ఇచ్చిన విద్యార్థులకు ఈ సందర్భంగా బహు మతులు అందజేశారు. కళాశాల ప్రాంగణంలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన వెంకటేశ్వర రెడ్డి, డాక్టర్ శివాజీ విద్యార్థులకు పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించారు. ప్లాస్టిక్ వల్ల కలిగే అనర్థాలను వివరించి, దాన్ని ఎలా నివారించాలో విద్యార్థులకు తెలియజేశారు. పాత రోజుల్లో ప్రతి ఒక్కరు పాటించే పద్ధతులు మనం అవలబిస్తే ఆరోగ్యంగా ఉంటామని ఫార్మసీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కిశోర్ బాబు అన్నారు. ఈ కార్యక్రమంలో పర్యావరణ పరిరక్షణ గతివిధి ప్రతినిధులు చంద్రశేఖర్, అశోక్, డాక్టర్ కాలె మస్తాన్‌రావు తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమాన్ని క్విస్ కళాశాల ఈసీఈ హెచ్ వోడీ డాక్టర్ సి. హెచ్. హిమబిందు, ఎంసీఏ హెచ్‌వోడీ డాక్టర్ సి.హెచ్. కొండల్‌రావు, బీ ఫార్మసీ హెచ్‌వోడీ డాక్టర్ రేవతి, డాక్టర్ విద్యానాథబాబు పర్యవేక్షించారు.

## పహల్గాము దాడికి నిరసనగా క్యాండిల్ ర్యాలీ



టంగుటూరు, మేజర్‌న్యూస్: జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గములో టూరిస్టులపై ఉగ్రవాదులు దాడి చేసి 28 మందిని హతమార్చిన నేపథ్యంలో జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పిలుపుమేరకు టంగుటూరులో మండల పార్టీ అధ్యక్షులు టంగుటూరు రాంబాబు ఆధ్వర్యంలో క్యాండిల్ ర్యాలీ నిర్వహించి నిరసన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షులు కామని నాగ శ్రీను, జనసేన నాయకులు పీటర్ బాబు, మట్ట రమేష్, బడుగు నాగార్జున, టంగుటూరి కృష్ణ, పేర్ల మురళి, అంకమ్మరావు, పలువురు నాయకులు కార్యకర్తలు, వీరమహిళలు ప్రసన్న, అలేఖ్య, సురేఖ పాల్గొన్నారు.

## ఉగ్రదాడికి వ్యతిరేకంగా కొవ్వొత్తులతో నిరసన

పంగులూరు, మేజర్‌న్యూస్: కాశ్మీర్లో ఉగ్రదాడికి వ్యతిరేకంగా శనివారం రాత్రి పంగులూరులో మండల హిందూ సేన ఆధ్వర్యంలో కొవ్వొత్తులతో నిరసన తెలి యజేశారు. ఈ కార్యక్రమంలో అద్దంకి నియోజకవర్గం బిసి సంఘ అధ్యక్షులు చేబ్రోలు రవిచంద్ర చారి మాట్లాడుతూ భారతదేశంలో అందమైన కాశ్మీర్లో విచ్ఛిన్నం సృష్టించి దాడికి పాల్పడిన లష్కరే తోయిబా దుశ్చర్యలను ప్రతి భారతీయుడు ఖండించాలని, దాడిలో మృతి చెందిన ప్రతి కుటుంబానికి సానుభూతి తెలియజేయాలని అన్నారు. అనంతరం కొవ్వొత్తులతో నిరసన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల బిజెపి అధ్యక్షులు ఎన్.రత్తయ్య చౌదరి, కందుకూరి మల్లికార్జునరావు, నందవరపు పీర్ సాహెబ్, ఆంజనే యులు, కరిముల్లా, సుబ్బయ్య పాల్గొన్నారు.



## రామ్‌నగర్‌లో కార్డెన్ సెర్చ్

**5వేలు లీటర్ల బెల్లపు ఊట ధ్వంసం**

**33 ద్విచక్ర వాహనాలు, 6 ఆటోలు సీజ్**



చీరాల రూరల్, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని చీరాల రూరల్ జిల్లా ఎస్పీ తుషార్ దూడి ఐపీఎస్ ఆదేశాల మేరకు చీరాల డిఎస్పి మొయిన్ ఆధ్వర్యంలో చీరాల టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని రాంనగర్, న్యూ కాలనీలలో శనివారం ఉదయం కార్డెన్ అండ్ సెర్చ్ నిర్వహించారు. ఈ కార్డెన్ అండ్ సెర్చ్‌లో చీరాల వన్ టౌన్, టూ టౌన్, రూరల్, ఇంకొల్లు, అద్దంకి సర్కిల్ సిఐలు, చీరాల వన్ టౌన్, టూ టౌన్, ఈపూరుపాలెం, వేటపాలెం, ఇంకొల్లు, మేదర మెట్ల ఎస్సైలు సబ్ డివిజన్ పరిధిలోని 150 మంది పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. డీఎస్పీ మహమ్మద్ మొయిన్ మాట్లాడుతూ నాటు సారా ఇతర అసాంఘిక చట్ట వ్యతిరేక కార్యకలాపాలను కట్టడి చేసే ఉద్దేశంతో నిర్వహించిన కార్డెన్ అండ్ సెర్చ్‌లో సరైన ధ్రువపత్రాలు లేని 33 అనుమానిత ద్విచక్ర వాహనాలు, ఆరు ఆటోలను స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. భూమి లోపల గుంతలు తీసి డ్రమ్ములలో పూడ్చిపెట్టిన 5,000 లీటర్ల బెల్లపు ఊటను వెలికి తీసి ధ్వంసం చేశామన్నారు. సిఐలు నాగభూషణం, శేషగిరిరావు, ఎస్సైలు చీరాల డివిజన్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## కదిరి బాబురావు వ్యవసాయ విద్యార్థులు ఎరువులు పంపిణీ



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని కదిరిబాబురావు వ్యవసాయ కళాశాలలో నాలుగవ సంవత్సరం చదువుతున్న విద్యార్థులు జాతీయ సేవాపథకం కార్యక్రమంలో భాగంగా ఆరవరోజు శనివారం శీలంవారిపల్లెలో గ్రామస్థులకు సేంద్రీయ ఎరువులు పంపిణీ చేశారు.

## నగర పంచాయతీ కమిషనర్‌ను కలిసిన షబ్బీర్, రమణ కిషోర్



పొదిలి, మేజర్‌న్యూస్: నగర పంచాయతీ కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టిన కేఎల్ఎన్ నారాయణరెడ్డిని శనివారం నగర పంచాయతీ కార్యాలయంలో ప్రభుత్వ న్యాయవాది షేక్ షబ్బీర్, బార్ అసోసియేషన్ అధ్యక్షులు రమణ కిషోర్, టి ఎన్ టి యు సి జిల్లా పార్లమెంట్ వైస్ ప్రెసిడెంట్ షేక్ షబ్బీర్ లు మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం పూలమాలవేసి, శాలువా కప్పి ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. నగర పంచాయతీ అభివృద్ధికి గట్టి కృషి చేయాలని వారు కోరారు.

## ఉగ్రవాద దాడి పిరికిపంద చర్య

### చీరాలలో దుకాణాలు మూసి రోడ్డెక్కిన వర్తక వ్యాపారులు




చీరాల, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని చీరాల కాశ్మీర్లో పర్యాటకులపై ఉగ్రవాదులు జరిపిన దాడిని ఖండిస్తూ చీరాల ఛాంబర్ ఆఫ్ కామర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో చీరాలలోని వర్తక దుకాణాలను స్వచ్ఛందంగా మూసివేసి శనివారం పట్టణంలో నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ ప్రతినిధులు మాట్లాడుతూ కాశ్మీర్లో జరిగిన ఘటన యావత్ భారత దేశాన్ని కండతడి పెట్టించిందని ఇలాంటి సమయంలో అందరూ దేశానికి మద్దతుగా నిలబడి ఐక్యతను చాటి చెప్పాలన్నారు. ఉగ్రవాది దాడి పిరికి పంద చర్యని చెప్పారు. ఈక్రమంలో నిరసన ప్రదర్శన చేపడుతున్న సమయంలో చీరాల వ్యాప్తంగా వున్నా అన్ని వ్యాపార దుకాణాలు స్వచ్ఛందంగా మూసి వేశామన్నారు. ర్యాలీ అనంతరం యధావిధిగా దుకాణాలు తెరవనునట్లు తెలియజేశారు. ఇక నిరసన ర్యాలీ స్థానిక మహాత్మా గాంధీ క్లాత్ మార్కెట్ ప్రాంగణంలోని గాంధీ విగ్రహం నుంచి ప్రారంభించి పట్టణంలోని అన్ని ప్రధాన కూడలి ప్రాంతాల మీదగా సాగింది. అనంతరం స్థానిక గడియారస్తంభం సెంటర్లో మానవహారం ఏర్పాటుచేసి నిరసన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చీరాల ఛాంబర్ అఫ్ కామర్స్ అధ్యక్షులు తులబందు సురేష్, సెక్రెటరీ చిన్ని లీలాధర్, చీరాల ఎంజిసి మార్కెట్ అధ్యక్షులు చంద్ర శేఖర్, ఆర్యవైశ్య మహాసభ జిల్లా ఉపాధ్యక్షుడు మంచికంటి వెంకటేశ్వరరావు, గుర్రం రాఘవరావు, పలువురు అసోసియేషన్ ప్రతినిధులు, పలు దుకాణల వస్త్ర వ్యాపారాలు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ నిషేధానికి సహకరించాలి

### మున్సిపల్ కమిషనర్ వై రామకృష్ణయ్య



చీమకుర్తి, మేజర్‌న్యూస్: ప్లాస్టిక్ నిషేధానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని చీమకుర్తి మున్సిపల్ కమిషనర్ వై రామకృష్ణయ్య కోరారు. శనివారం మున్సిపల్ కార్యాలయంలో 'స్వర్ణాంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర' కార్యక్రమంలో భాగంగా మూడో శనివారం వ్యాపారస్తులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ వై రామకృష్ణ మాట్లాడుతూ పట్టణం పరిశుభ్రంగా ఉంచేందుకు, చీమకుర్తిని ప్లాస్టిక్ రహిత పట్టణంగా ఉంచేందుకు ప్లాస్టిక్ నిషేధంపై అవగాహన కల్పిస్తున్నామని, ప్రతి వ్యాపారి అందుకు సహకరించాలన్నారు, ప్లాస్టిక్ నిషేధం పై మార్పు రావాలన్నారు. సింగిల్ యూస్ ప్లాస్టిక్ ఇతర నిషేధిత ప్లాస్టిక్ వస్తువులు అమ్మిన లేదా వినియోగించినా అటువంటి వారిపై రూ.5 వేలు జరిమానా మరియు చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు, నాయకులు, వ్యాపారస్తులు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





## వేసవిలో మూగజీవాల దాహార్తిని తీర్చడం మనందరి బాధ్యత

**మున్సిపల్ కార్యాలయంలో నీటి తొట్టెలు, నీళ్ల ఉట్టిలు ఏర్పాటు**

**ప్రారంభించిన కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా, మేయర్ సుజాత**

ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఈ వేసవిలో మూగజీవాల దాహార్తిని తీర్చేందుకు ప్రతి ఒక్కరూ తమ వంతు ప్రయత్నం చేయాలని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా పిలుపునిచ్చారు. ప్రపంచ పశువైద్య దినోత్సవాన్ని పురస్కరించుకొని ఒంగోలు మునిసిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో జంతువుల కోసం ఏర్పాటు చేసిన నీటి తొట్టెలను, పక్షుల కోసం ఏర్పాటు చేసిన నీళ్ల ఉట్టిలను శనివారం నగర మేయర్ గంగాడ సుజాతతో కలిసి ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఒంగోలు మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో నగరంలోని వివిధ ప్రాంతాలలో నీటి తొట్టెలు, ఉట్టిలను ఏర్పాటు చేయటం సంతోషకరమన్నారు. ప్రజల దాహార్తిని తీర్చడానికి ప్రభుత్వం, స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో చలివేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. అదే విధంగా మూగజీవాల దాహన్ని కూడా తీర్చాల్సిన బాధ్యత మనందరిపైనా ఉందన్నారు. ఈ దిశగా స్వచ్ఛంద సంస్థలు కూడా మరింతగా ముందుకు రావాలని ఆమె పిలుపునిచ్చారు. మేయర్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాలతో పాటు స్థానిక శాసనసభ్యులు దామచర్ల జనార్దన్ సూచనల మేరకు నగరంలో ఈ కార్యక్రమాన్ని విస్తృతంగా చేపట్టినట్లు తెలిపారు. కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేస్తున్న ఈ తొట్టెలు, ఉట్టిలలో నీళ్లు తగ్గితే గమనించిన వెంటనే స్థానిక ప్రజలు కూడా వీటిని నింపే ప్రయత్నం చేయాలని ఆమె పిలుపునిచ్చారు. పశు సంరక్షణ సంస్థలు అందిస్తున్న సహకారాన్ని ఈ సందర్భంగా అతిథులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఏఎస్పీ అశోక్‌బాబు, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర రావు, డిప్యూటీ మేయర్ వేమూరి సూర్యనారాయణ, ప్రముఖ వ్యాపారవేత్త మండవ మురళీకృష్ణ, 'సేవ్ ది యానిమల్ 'ఫౌండేషన్ ప్రతినిధులు దివ్య, శ్రీదేవి, 'పీపుల్ ఫర్ యానిమల్' 'ఫౌండేషన్ ప్రతినిధి సికిందర్, నగర అభివృద్ధి కమిటీ అధ్యక్షులు మారెళ్ళ సుబ్బారావు, ఇతర అధికారులు, పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## క్రమశిక్షణ, నైతిక విలువలు చిన్నతనాన్నించే విద్యార్థులు అలవర్చుకోవాలి

**- మొదటి అదనపు జిల్లా న్యాయమూర్తి టి.రాజ్యలక్ష్మి -**



ఒంగోలు, మేజర్‌న్యూస్: క్రమశిక్షణ, నైతిక విలువలతో కూడిన విద్య వలన విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చునని మొదటి అదనపు జిల్లా న్యాయమూర్తి టి.రాజ్యలక్ష్మి తెలిపారు. శనివారం ఒంగోలు నగరంలోని బాలసదన్న సందర్శించి విద్యార్థులకు అందుతున్న వసతి సదుపాయాలను న్యాయమూర్తి పరిశీలించారు. అదే విధంగా బాలసదనకు సంబంధించిన రికార్డులను, కార్యాలయం నిర్వహణను పరిశీలించి విద్యార్థులకు మెరుగైన వసతి, సదుపాయాలు కల్పించాలని పలు సూచనలు తెలియజేశారు. చట్టపరంగా విద్యార్థు లకు జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ న్యాయ సహాయం అందజేస్తామని న్యాయమూర్తి తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ ఇంచార్జి కార్యదర్శి, ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ న్యాయమూర్తి ఎస్.హేమలత, జూనియర్ సివిల్ న్యాయమూర్తి కే.నికిత, విద్యార్థుల చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ దినేష్ పాల్గొన్నారు.

## ఈనెల30లోపు ఇంటి పన్ను ఒకేసారి కట్టిన వారికి 50 శాతం వడ్డీ రాయితీ పొందవచ్చు

**నగర పంచాయతీ కమిషనర్ నారాయణరెడ్డి**



పొదిలి, మేజర్‌న్యూస్: ఇంటి పన్ను ఒకేసారి చెల్లించిన వారికి 50 శాతం వడ్డీ తగ్గింపు గడువు తేదీని ఈనెల 30 వరకు వరకు పెంచడం జరిగిందని నగర పంచాయతీ కమిషనర్ కేఎల్ఎన్ నారాయణరెడ్డి తెలిపారు. ప్రభుత్వం వారి ఆదేశముల మేరకు ఇంటి పన్నులు ఖాళీ స్థలం పన్నులు ఏక మొత్తంలో ఒకేసారి చెల్లించిన వారికి ఇప్పటి వరకు వున్న వడ్డీ నుండి 50 శాతం వడ్డీ మాఫీ తోపాటు, ఐదు శాతం పన్ను మినహాయింపు పొందవచ్చు అన్నారు. నగర పంచాయతీ ప్రజల సౌకర్యార్థం ఆదివారము మరియు పండుగ సెలవు దినములలో కూడా ఇంటి పన్నులు ఖాళీ స్థలం పన్నులు మరియు నీటి పన్నులు పట్టించుకోవడం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని నగర పంచాయతీ ప్రజలు సద్వినియోగం చేసుకొని నగర పంచాయతీ అభివృద్ధి సహకరించాలని కోరారు.

## ఉగ్రవాదుల దాడికి నిరసనగా కొవ్వొత్తుల ర్యాలీ




ఒంగోలు, మేజర్‌న్యూస్: కాశ్మీర్‌లో ఇటీవల పహల్గామ్‌లో ఉగ్రవాదులు భారతీయులుపై చేసిన మారణకాండ దాడి అమానుషం, దుర్మార్గం, బాధాకరం ఈ దాడిని ప్రకాశం జిల్లా కాపు సంఘం తరపున తీవ్రంగా ఖండిస్తున్నాం. ఈ కాల్పుల్లో గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని, అమరులైన వారికి మా ప్రగాఢ సంతాపం తెలియజేశారు. వారి కుటుంబాలకు సానుభూతి తెలుపుతూ వారి కుటుంబ సభ్యులను కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వాలు అన్ని విధాలా ఆదుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాము. ఈ సంఘటనకు బాధ్యులైన వారిని కఠినంగా శిక్షించాలని, మరళ ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని కోరుతున్నాము. ఈ దుర్ఘటనకు నిరసనగా కీ.శే వంగవీటి మోహన రంగా విగ్రహం వద్ద నుండి చర్చి సెంటర్ వరకు కొవ్వొత్తుల ర్యాలీగా ప్రదర్శన చేశారు. ప్రకాశం జిల్లా కాపు సంఘం అధ్యక్షుడు కొక్కిరాల సంజీవకుమార్ మాట్లాడుతూ ఈ మారణకాండలో అసువులు బాసిన అమరవీరులకు ఆత్మకు శాంతి కలగాలని, నరమేధం సృష్టించిన ఉగ్రవాదులను అంతమొందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి తంజావూరి శ్రీనివాసమూర్తి, ఉపాధ్యక్షులు నరహరి సాంబయ్య, ఉమ్మిడిశెట్టి శ్రీనివాసరావు, కాపు ఏంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ అసోసియేషన్ అధ్యక్షుడు నారపుశెట్టి రామ్మోహన్ రావు, చెన్నంశెట్టి శివ, వల్లంశెట్టి హనుమంతరావు, చింతపల్లి నారాయణ, మేకల నారాయణ,శనగల కిరణ్,శెట్టి సుబ్రమణ్యం, అడుసుమిల్లి వీరబ్రహ్మం,కె.శ్రీనివాసరావు,కొలసాని సుధాకర్, రావెళ్ళ రాఘవ,కొల్లా సుఖదేవ్,రావెళ్ళ మురళి కృష్ణ, ఎ.రాంబాబు,కాటా రాధాకృష్ణ మూర్తి,మింగి శెట్టి కోటి,ఎ.జెతిన్ సాయి,ఎ.హర్ష తదితరులు పాల్గొన్నారు.

## గృహ నిర్మాణాలు త్వరితగతిన పూర్తి చేయాలి: ఎంపీడీవో

హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో రంగ సుబ్బరాయుడు అధ్యక్షతన హౌసింగ్‌కు సంబంధించిన రివ్యూ మీటింగ్ నిర్వహించారు. ఈ సమావేశమందు హౌసింగ్ ఏఈ, మండలంలోని అందరూ ఇంజనీరింగ్ అసిస్టెంట్స్, వర్క్ ఇన్స్పెక్టర్ పాల్గొనడం జరిగింది. చర్చించిన విషయములు హౌసింగ్ లబ్ధిదారులు త్వరత గతిన గృహ నిర్మాణాలు పూర్తి చేయుటకు క్షేత్రస్థాయిలో ఇంజనీరింగ్ అసిస్టెంట్స్ లబ్ధిదారులను మోటివేట్ చేయవలసినదిగా కోరారు. ఈ కార్యక్రమంలో అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# కార్డెన్ సెర్చ్ నిర్వహించిన పోలీస్ అధికారులు

భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: బాపట్ల జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఆదేశాల మేర రేపల్లె డిఎస్పీ ఆధ్వర్యంలో భట్టిప్రోలు మండలంలో కార్డెన్ అండ్ సెర్చ్ నిర్వహించారు. సెర్చ్‌లో 80 మంది పోలీస్ అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా రేపల్లె డిఎస్పి శ్రీనివాసరావు మాట్లాడుతూ సరైన ధ్రువపత్రాలు లేని 32 ద్విచక్ర వాహనాలు,ఒక ఆటో స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఐపిఎస్ ఆదేశాల మేరకు రేపల్లె డిఎస్పీ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో శనివారం వేకువ జామున భట్టిప్రోలు పోలీస్ స్టేషన్ పరిధిలోని వెల్లటూరు గ్రామ ఎస్.సి కాలనీలో సబ్ డివిజన్ పరిధిలోని పోలీస్ అధికారులు సిబ్బంది కార్డెన్ అండ్ సెర్చ్ నిర్వహించారు.కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ లో వేమూరు,చుండూరు,రేపల్లె టౌన్, రూరల్ సిఐలు,భట్టిప్రోలు, చుండూరు, నిజాంపట్నం, చోడాయపాలెం ఎస్ఐ లు,సబ్ డివిజన్ పరిధిలోని 72 మంది పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. చట్టవ్యతిరేక కార్యకలాపాలను కట్టడి చెయ్యడమే లక్ష్యంగా జరిగిన కార్డెన్ అండ్ సెర్చ్ లో పోలీసులు కాలనీ లోని గృహాలు,వాటి పరిసరాలను తనిఖీ చేసి నివాసం వుంటున్నవారి వివరాలు తెలుసుకొని, గుర్తింపు కార్డులను పరిశీలించారు. సరైన ధ్రువ పత్రాలు లేని అనుమానిత 32 ద్విచక్ర వాహనాలు, ఒక ఆటోను పోలీసు అధికారులు స్వాధీ నం చేసుకున్నారు. ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ చట్టవ్యతిరేక కార్యకలాపాలను కట్టడి చేసే ఉద్దేశం తో భట్టిప్రోలు పోలీస్ స్టేషన్ పరిధిలోని వెల్లటూరు గ్రామ ఎస్.సి కాలనీలో కార్డెన్ అండ్ సెర్చ్ నిర్వహించడం జరిగిందన్నారు. ఎవరైనా కొత్త వ్యక్తులు పరిసరాలలో నివాసముంటున్నా, అనుమా నాస్పదంగా సంచరిస్తున్న వెంటనే సంబంధిత సమాచారం దగ్గరలోని పోలీస్ స్టేషన్ ఎస్.హెచ్.ఓ కి (లేదా) డయల్ 112/100 నంబర్లకు కాల్ చేసి తెలపాలన్నారు.సమాచారం అందించిన వారి వివ రాలు గోప్యంగా ఉంచబడతాయని ఆయన తెలిపారు.



# మే 2 నుండి అంగన్‌వాడి కేంద్రాల్లో కిషోర్ బాలికల కార్యక్రమం అమలు చేయాలి



రేపల్లె, మేజర్‌న్యూస్: కిషోరి బాలికలకు మే 2 నుండి జూన్ 10 వరకు 5-20 మెంబెర్స్ గల గ్రూప్స్ ఏర్పాటు చేయాలని సిడిపిఓ సుచిత్ర సూచించారు. శనివారం స్థానిక కార్యాలయంలో రేపల్లె ప్రాజెక్టు పరిధిలోని రేపల్లె నగరం మండలాల రేపల్లె మున్సిపాలిటీ నందుగల మహిళా సంరక్షణ కార్యదర్శులకు, వెలుగు డిపార్టుమెంటు నుండి విఒఎ లకు, హెల్త్ నుండి, ఆషా ఏఎన్ఎం లకు, అంగన్వాడీ కార్యకర్తలకు శనివారం కిషోరి వికాసం గురించి శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా సిడిపిఓ మాట్లాడుతూ గ్రూపులుగా ఏర్పాటు చేసి వారికి ప్రతి వారం రెండురోజులు రక్తహీనత, బాల్యవివాహాలు, బాలికలపై వివక్ష, చదువు ప్రాముఖ్యత మొదలగు విషయాల పై అవగాహన తీసుకురావటం కోసం సమ్మర్ స్పెషల్ కాంపెయిన్ ను మన ఏపీ ప్రభుత్వం వారు ఉమెన్ మహిళా శిశు సంక్షేమం డిపార్టుమెంటు ద్వారా ఏర్పాటు చేశారని తెలిపారు.ఈ కార్యక్రమంలో సిడిపిఓ ఎం సుచిత్ర, అంగన్వాడి ప్రాజెక్టు సూపర్వైజర్లు నాంచారమ్మ,రజిని, వెంకటరత్నం, శివజ్యోతి, సునీత, మంజుల, తదితరులు పాల్గొన్నారు.



# ప్రతి విద్యార్థి విద్యను ఇష్టంతో చదవాలి

రేపల్లె, మేజర్‌న్యూస్: ప్రతి విద్యార్థి విద్యాభ్యాస సమయంలో ఇష్టంతో క్రమశిక్షణతో విద్యను అభ్యసిస్తే ఉన్నత శిఖరాలను అందుకోవడం సులభతరం అవుతుందని పేటేరు గ్రామపంచాయతీ సర్పంచ్ కనపర్తి వసుమతి అన్నారు శనివారం శ్రీ పరుచూరి బలరామయ్య మెమోరియల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు 2024-2025 సంవత్సరంలో జరిగిన పదవ తరగతి పరీక్షల నందు అత్యధిక ఉత్తీర్ణత మార్కులు సాధించిన విద్యార్థులకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా సర్పంచ్ వసుమతి మాట్లాడుతూ పాఠశాల యందు క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించి నేడు ఉన్నత పదవులు చేపట్టిన వారు ఎంతోమంది ఉన్నారని వారిని ఆదర్శంగా తీసుకుని విద్యాభ్యాసం కొనసాగించాలని కోరారు. అనంతరం మొదటి ద్వితీయ తృతీయ స్థానాలు సాధించిన గూడపాటి పూర్ణ సుధీర్ 588/600, కాగిత సుధీర్ 580/600,విన్నకోట షణ్ముఖ దుర్గా రామ్ 570/600,లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సభ్యులు రావు ప్రభాకర్ రావు,కనపర్తి రవి కిరణ్, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# ఊసా రాజేష్‌ను జనసేన నుండి బహిష్కరించాలి

రేపల్లె, మేజర్‌న్యూస్: బాపట్ల జిల్లా వేమూరు నియోజకవర్గం చావలి గ్రామానికి చెందినటువంటి పోతుల కొండయ్యను కొద్ది రోజుల క్రితం కులం పేరుతో దూషించి బహిరంగంగా చెప్పుతో కొట్టి దాడికి పాల్పడిన టువంటి జనసేన పార్టీ వేమూరు నియోజకవర్గ సమన్వయకర్త ఉసా రాజేష్ ను అధిష్ఠానం పార్టీ నుండి శాశ్వతంగా బహిష్కరించాలని జై భీమ్ రావ్ భారత్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి న్యాయవాది దోవా రమేష్ రాంజీ డిమాండ్ చేశారు. శనివారం రేపల్లెలో ఏర్పాటు చేసినటువంటి సమావేశంలో మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ సామాజిక వర్గాలకు ఆర్థికచేయూతన అందించేందుకు ప్రభుత్వాలు ఇస్తున్నటువంటి రుణాలను పాలక పార్టీలకు చెందినటువంటి రాజకీయ నాయకులు బినామీ పేర్లతో దండుకుంటున్నటువంటి విషయం అందరికీ విదితమేనన్నారు.వేమూరు నియోజ కవర్గం జనసేన పార్టీ సమన్వయకర్త ఊసా రాజేష్ చావలి గ్రామానికి చెందినటువంటి కొంతమంది దళితులను బినామీగా పెట్టుకుని వారి చేత ఎస్సీ కార్పొరేషన్ రుణాల కోసం దరఖాస్తులు చేయిస్తున్నారని ధ్వజమెత్తారు. బినామీకి సహకరించని పోతుల కొండయ్యను చావలి సెంటర్లోకి పిలిచి కులం పేరుతో దూషించి బహిరంగంగా చెప్పుతో కొట్టి దాడికి పాల్పడినటువంటి విషయం పైన పోలీసు అధికారులు ఎఫ్ఐఆర్ నమోదు చేసినప్పటికీ.. నేటి వరకు జనసేన పార్టీ ఉమ్మడి గుంటూరు జిల్లా కమిటీ కానీ రాష్ట్ర పార్టీ అధినాయకత్వం గానీ ఊసా రాజేష్ పై ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం శోచనీయమన్నారు. జనసేన పార్టీ అధినాయకత్వానికి దళితుల పట్ల చిత్తశుద్ధి ఉంటే వెంటనే రాజేష్ ను జనసేన పార్టీ నుండి శాశ్వత బహిష్కరణ చేయాలని కోరారు. లేనిపక్షంలో దళిత సంఘాలను కలుపుకొని బహిరంగ ఆందోళనలకు సైతం సిద్ధపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయ కులు కర్రా బాబురావు పి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.



# ఎల్ టి పి కొలువుల దరఖాస్తులకు ఆహ్వానం

బాపట్ల, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రములోని పురపరిపాలన, పట్టణాభివృద్ధి శాఖా ఆదేశాల మేరకు బాపట్ల పురపాలక సంఘ పరిధిలో మునిసిపల్ పరిపాలనా శాఖకు సంబంధించిన డి పి ఎం ఎస్ ద్వారా ప్రజలకు ఆన్ లైన్ లో భవన / లే అవుట్ నిర్మాణ అనుమతుల కోసంఅవసరమైన సాంకేతిక సేవల కొరకు కొత్తగా లైసెన్స్ టెక్నికల్ పర్సన్స్ (ఎల్ టి పి) లైసెన్స్ పొందడానికి అర్హులైన అభ్యర్థుల నుండిదరఖాస్తులను ఆహ్వానించారు బాపట్ల పురపాలక సంఘం కమిషనర్ జి రఘునాథరెడ్డి. **లైసెన్స్ టెక్నికల్ పర్సన్స్ (ఎల్ టి పి) గా లైసెన్స్ నమోదు కొరకు అర్హతలు:** మూడేళ్ళ ఆర్కిటెక్చరల్ అసిస్టెంట్‌షిప్ లేదా ఇంటర్మీడియట్ ఇన్ ఆర్కిటెక్చర్తో రెండేళ్ళ అనుభవం(లేదా), డిప్లొమా ఇన్ సివిల్ ఇంజనీరింగ్ తో పాటు రెండేళ్ళ అనుభవం (లేదా), డిగ్రీ ఇన్ సివిల్ ఇంజనీరింగ్ (లేదా), డిగ్రీ ఇన్ ఆర్కిటెక్చర్ / డిప్లొమా లేదా డిగ్రీ ఇన్ టౌన్ అండ్ కంట్రీ ప్లానింగ్. పైన తెలిపిన అర్హతలు కలిగి ఆసక్తి గల అభ్యర్థులు ఎవరైనా వారి ఫోటో, క్వాలిఫికేషన్ అటెస్టెడ్ సర్టిఫికేట్, నిర్ణీత రుసుమును చెల్లించి మీ దగ్గరలో ఉన్న సచివాలయము నందు లేదా మునిసిపల్ కార్యాలయములోని టౌన్ ప్లానింగ్ విభాగము నందు మీ దరఖాస్తును సమర్పించమని కోరారు.

# మూషికాల నుంచి దుర్గంధం నుంచి విముక్తి కల్పించండి



భట్టిప్రోలు మేజర్ న్యూస్: ప్రజల నివాస ప్రాంతాలలో భారీగా వరి ధాన్యం, మొక్కజొన్న బస్తాలు నిల్వచేసి చుట్టుపక్కల వారికి అశాంతిని కల్పిస్తున్నారని కోనేటిపురం గ్రామస్తులు శనివారం ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. భట్టిప్రోలు మండలంలోని కోనేటి పురం గ్రామంలో ఓవ్యాపారవేత్త భారీ ఎత్తున ధాన్యం,మొక్కజొన్న కొనుగోలు చేసి బస్తాలపై బస్తాలు పేర్చి,చుట్టుపక్కల వారికి అసౌకర్యాన్ని కల్పిస్తున్నారని పరిశి శివప్రసాద్ మరియు గ్రామస్తులు తెలిపారు. మొక్కజొన్న, వడ్ల బస్తాలు నిల్వ చేయడంతో పందికొక్కులు, ఎలుకలు చుట్టుపక్కల వారి నివాస గృహాలలో ప్రవేశించి ఇబ్బందులు పెడుతున్నాయని, అదేవిధంగా వర్షాకాలం మూషికాలు బస్తాల నుండి తొడిన వడ్లు మొక్కజొన్న నానిపోయి,తడిసి దుర్గంధాన్ని వెదజల్లుతున్నాయని వారు వాపోయారు.భారీ దంపును నిల్వ చేస్తున్న ఈ వ్యాపారి గోడౌన్లలో నిల్వ చేయాల్సిన వడ్లను మొక్కజొన్న బస్తాలను ఆరుబయట నివాస ప్రాంతాల లో నిల్వ చేయటం చుట్టుపక్కల వారికి ఇబ్బందిగా ఉన్నదని దీనిపై అధికారులు చర్యలు చేపట్టి నివాస ప్రాంత ప్రజలకు అసౌకర్యాం నుంచి విముక్తి కల్పించాలని వారు కోరుతున్నారు.

# బిఇసిలో హ్యాక్‌థాన్ ముగింపు వేడుకలు




బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల ఇంజనీరింగ్ కళాశాలలో ఎలక్ట్రికల్ తోపాటు ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ విభాగం నిర్వహించిన 5 రోజుల పాటు జరిగిన కార్యాశాల, హ్యాక్థాన్ ఎలక్ట్రో హ్యాక్ ఫెస్ట్ - 2025 దిగ్విజయంగా ముగిసింది. ఏప్రిల్ 22 నుండి ఏప్రిల్ 26, 2025 వరకు జరిగిన ఈ కార్యక్రమంలో వివిధ కళాశాలల నుండి 120 మందికి పైగా విద్యార్థులు, అధ్యాపకులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బాపట్ల ఎడ్యుకేషనల్ సొసైటీ పాలక మండలి అధ్యక్షులు ముప్పలనేని శ్రీనివాసరావు, ఉపా ధ్యక్షులు కారుమంచి వెంకటరావు, పారేపల్లి చంద్రశేఖర్, కార్యదర్శి మానం నాగేశ్వరరావు, సంయుక్త సెక్రటరీ దొడ్డవనేని వెంకయ్య చౌదరి, కోశాధికారి కోట వీరబ్రహ్మయ, ముఖ్య అతిథిగా సత్యనారాయణ ముత్తినేని, ప్రోగ్రామ్ మేనేజర్, ఈ, ఈ, ఈవీలు టాటా మోటార్స్/ టెక్నాలజీస్ లిమిటెడ్, నిపుణులు ఎస్. సంజయ్ కుమార్, బి.కె. విఘ్నేష్, ఆటోమోటివ్ ఇంజ నీర్లు, ఈగిల్ టెక్నాలజీస్ వారు పాల్గొ న్నారు. ఈ సందర్భంగా బాపట్ల విద్యా సంస్థల అధ్యక్షులు ముప్పాలనేని శ్రీనివాసరావు మాట్ల డుతూ, విద్యార్థులు అత్యాధునిక సాంకేతిక పరి జ్ఞానాన్ని అందిపుచ్చుకోవడానికి ఇలాంటి వర్క్ షాప్‌లు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. ఈ కార్యక్రమం విజయవంతం కావ డానికి సహకరించిన అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులందరికీ కళాశాల యాజమాన్యం ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపింది. భవిష్యత్తులో మరిన్ని వినూత్న కార్యక్రమాలను నిర్వహించ డానికి తాము ఎదురుచూస్తున్నామని వారు తెలిపారు.

# నీటి తొట్ల నిర్మాణాలను పరిశీలించిన ఎంపిడిఓ



తర్లుపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని బుద్దపల్లి గ్రామంలో గల జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా నిర్మించిన పశువులకు దహన్ని తీర్చేందుకు నిర్మించిన నీటి తొట్లను తర్లుపాడు ఎంపీడీవో చక్రపాణి ప్రసాద్ పరిశీలించారు అనంతరం కరువు పని జరిగే పని ప్రదేశానికి వెళ్లి మాస్టర్‌లను పరిశీలించారు, ఉపాధి కూలీలకు 307 రూపాయలు కూలీ డబ్బులు పడటానికి ఎంతమేరా గుంతలు తీయాలో కొలతలు చెప్పి అవగాహన కల్పించారు. అనంతరం మెడికల్ కిట్స్‌ని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఈసి శుభద్ర దేవి, టీఏ మహేష్, టిడిపి నాయకులు నంద్యాల కాశయ్య, ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

# మండలంలో 1326 బంగారు కుటుంబాలు గుర్తింపు

అద్దంకి, మేజర్‌న్యూస్: అద్దంకి మండలంలో పి 4 సర్వే ద్వారా 1326 కుటుంబాలను బంగారు కుటుంబాలుగా గుర్తించడం జరిగిందని ఎంపీడీవో సింగయ్య తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల ప్రకారం 200-265 మంది మార్గదర్శి లను గుర్తించుటకు సచివాలయ సిబ్బందికి సూచించడమైనది. మార్గదర్శి కుటుంబాలను గుర్తించ దానికి విజయవంతమైన వ్యాపారస్తులు, పారిశ్రామిక వేత్తలు, విదేశాల నుండి తిరిగి వచ్చినవారు, ప్రభుత్వ మరియు ప్రైవేటు ఉద్యోగులు, ఆర్థికంగా లేక విద్యా పరంగా స్థిరపడిన ఇతరులను గుర్తించ వలసి ఉంటుందన్నారు. ప్రతి 5-7 బంగారు కుటుంబాలకు ఒక మార్గదర్శి ని ఎంపిక చేయవలెను. మార్గదర్శులు గుర్తించబడినవారు బంగారు కుటుంబాలకు తప్పనిసరిగా ఆర్థికసహాయం చేయవలెననే నియమం లేదు. ప్రభుత్వ పథకాలు పొందడంలో, సరియైన విద్య ను పొందడంలో, ఉద్యోగావకాశాలును పొందడంలో, సామాజిక ఆర్థిక విషయాలను అవగాహన చేసుకొనడంలో మొ. విషయాలన్నింటిలో కానీ, బంగారు కుటుంబాలకు సహాయ సహకారాలతో పాటు మార్గదర్శకత్వం చేయవచ్చు. మార్గదర్శి కుటుంబాల వారికి పథకం పై గ్రామ, మండల, డివిజన్, జిల్లా స్థాయిలలో అవగాహన కల్పించుటకు కమిటీలు ఏర్పాటు చేయబడినవనీ, మార్గదర్శిగా పని చేయడం అనేది పూర్తిగా స్వచ్ఛందం మరియు వారికినచ్చిన కుటుంబాలను ఎంపిక చేసుకొనవచ్చుననీ తెలిపారు.

## శారమ్మ కుటుంబ సభ్యులకు మానవత చేయూత




దర్శి, మేజర్‌న్యూస్: మండలంలోని లంకోజనపల్లి గ్రామానికి చెందిన బండి శారమ్మ ఆటో తిరగబడిన సంఘటనలో మృతి చెందింది. శారమ్మ కుటుంబ సభ్యులకు రూ.11వేలు ఆర్థిక సాయంను మానవత స్వచ్ఛంద సేవ సంస్థ అందచేశారు. మానవత చైర్మన్ దేవతి వరప్రసాద్, ఎడ్యుకేషనల్ అడ్వైజర్ పి రాజశేశర రెడ్డి, ట్రెజరర్ జి. వేణు, ఏ.వెంకటేశ్వర్లు, సిహెచ్.తిరుపతి రెడ్డి, ఎల్.వెంకటేశ్వర రెడ్డి,బి.రంగారావు, సీఆర్. పి.వెంకటరావు, ప్రేమ్ కుమార్, మోషే, పాస్టర్ యోహాన్,లయన్స్ క్లబ్ జిల్లా ఎన్విరాన్మెంట్ ఛైర్ పర్సన్ కె. విద్యాసాగర్ రెడ్డి తదితరులు నగదును అందచేశారు.

## లాడ్జిలను తనిఖీ చేసిన ఎస్ఐ



హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: కనిగిరి పట్టణంలోని లాడ్జిలను శనివారం హనుమంతుని పాడు ఎస్సై కె.మాధవరావు తనిఖీ నిర్వహించి రికార్డులను పరిశీలించారు. లాడ్జిలలో రూములు బుక్ చేసుకుంటే ప్రతి వ్యక్తి ఆధార్ కార్డ్ వివరాలు రికార్డ్ చేయాలని పట్టణంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా లాడ్జి యజమానులు పోలీసు వారికి సహకరించాలని గుర్తు తెలియని వ్యక్తులు అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడుతుంటే పోలీసు వారికి తెలియజేయాలని అన్నారు. లాడ్జిలలో అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే కఠినమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రతిరోజు లాడ్జిలపై దాడులు నిర్వహిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వైసిపి రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా రాజీవ్ నియామకం



నాగులుప్పలపాడు, మేజర్‌న్యూస్: వైఎస్ఆర్‌పి పార్టీ అధిష్టానం ఉత్తర్వులు మేరకు పార్టీ పలు జిల్లాల నాయకులను పార్టీ సంయుక్త కార్యదర్శిగా నియమించడానికి శుక్రవారం నాడు ఉత్తర్వులు జారీ చేసింది. అందులో భాగంగా ప్రకాశం జిల్లాకు చెందిన నాగులుప్పలపాడు మండలం మద్దిరాలపాడు గ్రామానికి చెందిన పాలడుగు రాజీవ్ ను వైఎస్ఆర్‌పి రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా నియమించడం జరిగింది. పార్టీ చేపట్టే పలు కార్యక్రమాల్లో చురుకుగా వ్యవహరించడంలో, ప్రజా సమస్యలను గలమెత్తి పరిష్కరించడంలో ప్రత్యేక శైలి కలిగిన వ్యక్తి కావడంతో ఆ బాధ్యతలు ఇచ్చినట్లు తెలిపారు. గతంలో పలు జిల్లాల సచివాలయాల, జేసిఎస్ కోఆర్డినేటర్‌గా వ్యవహరించారు. రాష్ట్ర పార్టీ నియమించిన ఆ బాధ్యతలు పట్ల గ్రామస్తులు,జిల్లా వైఎస్ఆర్‌పి కార్యకర్తలు, నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

## ఉగ్రవాదుల దాడి అమానుషం



కనిగిరి, మేజర్‌న్యూస్: జమ్మూ కాశ్మీర్ పహల్గామ్‌లో పర్యాటకులపై ఉగ్రవాదుల దాడి అమానుషమని జర్నలిస్టులు పేర్కొన్నారు. జమ్మూ కాశ్మీర్ పహల్గామ్‌లో జరిగిన ఉగ్రవాదుల దాడిని ఖండిస్తూ ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు స్థానిక ఎంపిడిఓ కార్యాలయం నుండి సుగుణవతమ్మ వైద్యశాల వరకు కొవ్వొత్తులతో ర్యాలీ, మానవహారం నిర్వహించారు. అమాయకులైన 28 మంది పర్యాటకులను హతమార్చడం అన్యాయమన్నారు. మారణకాండకు పాల్పడిన ఉగ్రవాదులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఇలాంటి దుశ్చర్యలను యావత్తు సమాజం ముక్త కంఠంతో ఖండించాలన్నారు. మృతుల కుటుంబాలకు సంతాపం తెలుపుతూ ప్రభుత్వం వారిని ఆదుకోవాలన్నారు. జర్నలిస్టుల ర్యాలీకి టీడీపీ బిజెపి నాయకులు సంఘీభావం తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు నున్నా కృష్ణ, ఎమ్ నారాయణరెడ్డి ,ఎస్ గురవయ్య ,ఆచారి ,షరీఫ్ ,విజయ రామరాజు, నజీర్ భాష , ఖాదర్ భాష , మునీర్ ,రంగారావు ,మధు , రామిరెడ్డి,బుజ్జి , టీడీపి ,బిజెపి నాయకులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి: ఎంపిడివో



యర్రగొండపాలెం, మేజర్‌న్యూస్: మండలంలోని వీరాయిపాలెంలో జరుగుతున్న మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులను ఎంపీడీఓ బందారు శ్రీనివాసులు శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.గ్రామంలో ఉపాధి హామీ ద్వారా చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలలో భాగంగా చెరువుల పూడికతీత, కందకాలు త్రవ్వడం వంటి కీలక పనులను ఆయన స్వయంగా పరిశీలిస్తూ పనుల నాణ్యతను సమీక్షించారు. ఈ సందర్భంగా కూలీలతో ప్రత్యేక సమావేశం నిర్వహించిన ఎంపీడీవో శ్రీనివాసులు మాట్లాడుతూ ప్రభుత్వం విధించిన కొలతల ప్రకారం పనులు పూర్తి చేయాలని,ప్రతి కూలీ తన జాబ్ కార్డు ద్వారా మాత్రమే పని చేయాలని సూచించారు. ఒకరి పేరు మీద మరొకరు పని చేయడం ఉపాధి హామీ నిబంధనలకు విరుద్ధం అన్నారు.జాబ్ కార్డులో పేరున్న కూలీలు మాత్రమే స్వయంగా పని ప్రదేశంలో ఉండాలన్నారు. అలాగే నిబంధనలు పాటించని వారిపై చర్యలు తీసుకునే అవకాశముందని కూడా హెచ్చరించారు.కూలీల శ్రమకు తగ్గట్టు వారికి రోజు వారీగా రూ.307 కూలీ అందేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.పనులు ఉదయం 6 గంటల నుండి 11 గంటల లోపు పూర్తిచేసుకోవాలని సూచిస్తూ,కూలీల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని పని ప్రదేశాల్లో మెడికల్ కిట్లు, త్రాగునీరు,సేద తీర్చుకొనేందుకు టెంట్ల ఏర్పాట్లను పక్కాగా అమలు చేయాలని సంబంధిత అధికారు లను ఆదేశించారు. పనులు వేగవంతంగా, నాణ్యతతో చేపట్టాలని, ప్రతి కూలికి న్యాయం జరిగేలా వ్యవస్థను మరింత బలోపేతం చేయాలని ఎంపీడీవో శ్రీని వాసులు అన్నారు. ఉపాధి పనులు గ్రామ అభివృద్ధిలో కీలకపాత్ర పోషిస్తున్నాయని, ప్రతి ఒక్కరూ బాధ్యతతో పనిచేయాలని సూచి ంచారు.ఈ తనిఖీ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ మేట్‌లు, ఫీల్డ్ అసిస్టెంట్లు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు. గ్రామస్తులు ఎంపీడీవో శ్రీనివాసులు కలిసి తమ సమస్యలను వివరించగా, ఆయన సమస్యల పరిష్కా రానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

## ఒత్తిడి నుండి ఉపశమనానికి థెరపీ శిక్షణ



కొమరోలు, మేజర్‌న్యూస్: ఒత్తిడి నుండి ఉపశమనానికి జిఎస్‌డబ్ల్యుఎస్ సిబ్బందికి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు స్థానిక ఎంపీడీవో సయ్యద్ మస్తాన్ వలి అధ్యక్షతన శనివారం స్థానిక మండల పరిషత్ కార్యాల యంలో శిక్షా కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి స్థానిక ఎంపీపీ అమూల్య ముఖ్యఅతిథిగా పాల్గొని మారుతున్న సమాజంలో ఎలక్ట్రానిక్ పరికరాలతోనే అన్ని రకాల పనులు చేసుకుంటూ శారీరక శ్రమను తగ్గించడం వల్లే ఒత్తిడికి గురవుతున్నారని, కావున పదేపదే ఎలక్ట్రానిక్ పరికరాలను వినియోగించకుండా ఆరోగ్యాలను కాపాడుకోవాలని తెలియజేశారు. అనంతరం ఎంపీడీవో మాట్లాడుతూ గతంలో ప్రతి చిన్న పనికి నడకపైనే ఎక్కువ ఆసక్తి చూపించి ఇక ఇతర పనుల వల్ల కలిగే వ్యాయామం వల్ల ఆరోగ్యకరంగా ఉండేవారని ప్రస్తుతం అదే పనిగా వాకింగ్ చేద్దామన్న పని ఒత్తిడి శారీరక ఒత్తిడి ఉద్యోగ ఒత్తిడి కారణంగా చేయలేని పరిస్థితిలో సిబ్బంది ఉన్నారని అలా అని అశ్రద్ధ చేస్తే అనారోగ్యం బారిన పడటం ఖాయమని, కావున ఒత్తిడిని జయించడానికి తప్పక వ్యాయామం అవసరమని, అలాగే ఫిజియోథెరపిస్టులు చెప్పే అంశాలను గుర్తుంచుకొని వాటిని పాటించి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని తెలియజేశారు. అనంతరం ఫిజియోథెరపిస్టులు స్మార్ట్ ఫోన్లు ట్యాబులు వినియోగం వల్ల జరిగే అనర్థాలు, ఏ విధంగా ఉపయోగిస్తే మంచిదో తెలియజేస్తూ, వెన్నెముక నొప్పి, తలనొప్పి, మెడ నొప్పి, ఇలా మనిషికి ఒత్తిడిని పెరగడం వల్ల జరిగే ఇబ్బందులు వాటిని ఎదుర్కోవడానికి, రాకుండా ఉండే దానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలను అవగాహన కలిగించడం జరిగింది. కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో బ్రహ్మయ్య, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ మరియు ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

## కార్డెన్ సెర్చ్ నిర్వహించిన పోలీస్ అధికారులు



బాపట్ల మేజర్ న్యూస్: చట్ట వ్యతిరేక కార్యకలాపాలను కట్టడి చెయ్యడమే లక్ష్యంగా జిల్లాలో కార్డెన్ సెర్చ్ లు నిర్వహించామని జిల్లా ఎస్పీ తుషార్ డూడి తెలిపారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు శనివారం వేకువ జాము నుండి ఉదయం 8 గంటల వరకు చీరాల, రేపల్లె సబ్ డివిజన్ లలో కార్డెన్, సెర్చ్ లు జరిగాయి. చీరాల 2 టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని రాంనగర్, న్యూ కాలనీ లలో, భట్టిప్రోలు పోలీస్ స్టేషన్ పరిధిలోని వెల్లటూరు గ్రామ ఎస్.సి కాలనీలో పోలీసులు కార్డెన్, సెర్చ్‌లు నిర్వహించారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ చీరాల డిఎస్పి మొయిన్ ఆధ్వర్యంలో చీరాల 2 టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని రాంనగర్, న్యూ కాలనీ లలో శనివారం ఉదయం కార్డెన్ అండ్ సెర్చ్ నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్డెన్ అండ్ సెర్చ్ లో చీరాల 1 టౌన్, 2 టౌన్, రూరల్, ఇంకొల్లు, అద్దంకి సర్కిల్ సిఐలు, చీరాల 1 టౌన్, 2 టౌన్, ఈపూరుపాలెం, వేటపాలెం, ఇంకొల్లు, మేదరమెట్ల ఎస్సైలు సబ్ డివిజన్ పరిధిలోని 150 మంది పోలీస్ సిబ్బంది పాల్గొన్నారన్నారు.జిల్లాలో ఎక్కడైనా నాటు సారా తయారీ విక్రయాలు, చట్ట వ్యతిరేక కార్యకలాపాలు జరుగుతున్నట్లు సమాచారం తెలిసిన యెడల వెంటనే సంబంధిత స్టేషన్ ఎస్.హెచ్.ఓ (లేదా) డయల్ 112/100 నెంబర్లకు కాల్ చేసి సమాచారం అందించాలన్నారు. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని ఎస్పీ తెలిపారు.



## ఎన్ఫోర్స్మెంట్ వర్క్ కండక్ట్ నిర్వహించిన సీఐ రాంబాబు

బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు బాపట్ల డిఎస్పి రామాంజనేయులు నేతృత్వంలో పట్టణ సిఐ రాంబాబు ఆధ్వర్యంలో బాపట్ల పట్టణంలోని రైల్వే స్టేషన్ ,పాత బస్టాండ్, లాడ్జిలు తదితర ప్రాంతాలలో ఏకకాలంలో 40 మంది సిబ్బందితో విస్తృత తనిఖీలు నిర్వహించారు పట్టణ పోలీసులు. అత్యధికంగా జనాభా ఉండే అనేక ప్రాంతాలలో ప్రజలను తనిఖీలు చేస్తూ వారి వద్ద ఉన్న బ్యాగులలో అనుమానిత సామాన్లు ఏమైనా ఉన్నాయా, ప్రజలకు ఇబ్బంది కలిగించే వస్తువులు ఏమైనా ఉన్నాయా అని పరిశీలించారు. ఈ సందర్భంగా సిఐ రాంబాబు మాట్లాడుతూ రాష్ట్ర డిజిపి, ఎస్పీ ఆదేశాల మేరకు శనివారం సాయంత్రం నాలుగు నుండి ఆరు వరకు ఎన్ఫోర్స్మెంట్ వర్క్ కండక్ట్ నిర్వహించామని, ప్రయాణికుల భద్రతను నిర్ధారించడానికి, అక్రమ కార్యకలాపాలను అరికట్టడానికి ఈ తనిఖీలు చేశామని చెప్పారు. ఈ కార్యక్రమంలో సిఐ తో పాటు ఎస్ఐ విజయ్ కుమార్, ఎస్సై చంద్రావతి, ట్రాఫిక్ సిబ్బంది, పట్టణ కానిస్టేబుల్స్, హెూంగార్డ్స్ పాల్గొన్నారు.

## పరుచూరి రఘుబాబు మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నాటక పోటీలు

భట్టిప్రోలు మేజర్ న్యూస్: భట్టిప్రోలు మండలం పల్లెకోన గ్రామంలో పరుచూరి రఘుబాబు మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 35వ జాతీయస్థాయి ఆహ్వానం నాటిక నాటక పోటీలు నిర్వహించబడతాయని నిర్వాహకులు శని రచయిత పరుచూరి వెంకటేశ్వరరావు శనివారం తెలిపారు. 27వ తేదీ నుండి మే 1వ తేదీ వరకు సాయంత్రం 6 గంటల నుండి నాటక పోటీలు ప్రారంభమవుతాయని ఆయన పేర్కొన్నారు. ఆదివారం సాయంత్రం ఐదు గంట లకు శుభారంభ సభ నిర్వహించబడుతుందని పరుచూరి పేర్కొన్నారు. నాటకోత్సవాలకు అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని వెంకటేశ్వరరావు కోరారు.

# జనసేననేత రాజేష్‌కు పార్టీ నుండి షోకాజ్ నోటీసు

వేమూరు(భట్టిప్రోలు)మేజర్ న్యూస్: దళిత యువకుని పై దాడి చేసి కుల దూషణ చేసిన జనసేన పార్టీ సమన్వయకర్త పూసా రాజేష్ కు పార్టీ అధిష్టానం నుండి శనివారం షోకాజ్ నోటీసులు అందాయి.ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన భౌతుల కొండయ్యను కార్పొరేషన్ రుణాల కోసం బినామీగ ఉండలేదన్న అక్కసు తో చెప్పుతో కొట్టి కుల దూషణ చేసిన దానిపై కేసు నమోదు కాగా,పార్టీ ప్రతిష్టకు భంగం వాటిల్లుతుందన్న కారణాలతో పార్టీ అధిష్టానం రాజేష్ కు షో కాజ్ నోటీసులు అందజేసింది. 48 గంటల్లో ఈ వివాదానికి సంబంధించి వివరణ ఇవ్వాల్సిందిగా నోటీసులో పేర్కొంది.అయితే పార్టీ అధిష్టానం ఈ వివాదంపై సీరియస్ గా ఉన్నట్లు తెలుస్తుంది పార్టీ నియమావళి ఉల్లంఘించారని పేర్కొంది, వివరణ అనంతరం పార్టీ నుంచి సస్పెండ్ చేసే అవకాశాలు ఉన్నాయని జనసేన పార్టీ వర్గాలు భావిస్తున్నాయి.